తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 312 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | సోమవారం 25.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-


# ఉచిత విద్యుత్ రద్దుకే

## వ్యవసాయ మోటార్లకు మీటర్లు

### - కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ఫైర్

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం కుట్రేనన్న కేటీఆర్

ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేయడానికే ఈ నిర్ణయమని ఆరోపణ

మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రీపెయిడ్ మీటర్లు పెడతారని వ్యాఖ్య

గతంలో కేసీఆర్ ఒప్పుకోని పనిని కాంగ్రెస్ చేస్తోందని విమర్శ



విజేత, హైదరాబాద్, మే 24 : తెలంగాణలో రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేయాలనే ఏకైక ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రీపెయిడ్ మీటర్ల పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు కుట్ర పన్నుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. శనివారం జరిగిన కేబినెట్ సమావేశంలో వ్యవసాయ కనెక్షన్లతో పాటు అన్ని గృహ కనెక్షన్లకూ ప్రీపెయిడ్ మీటర్లు బిగించాలని నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాబోయే మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లలోని పాత మీటర్లను తొలగించి, వాటి స్థానంలో ఈ కొత్త ప్రీపెయిడ్ మీటర్లు ....

2

# రాష్ట్రంలో ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లు

### - తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

- ఆర్‌డీఎస్ఎస్ పథకంలో చేరేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం
- వ్యవసాయ కనెక్షన్లు మినహా అందరికీ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు నిర్ణయం
- మీటర్ల ఖర్చును 60:40 నిష్పత్తిలో భరించనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- వినియోగదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదన్న ప్రభుత్వం
- గత ప్రభుత్వ ఒప్పందాన్నే తాము ముందుకు తీసుకెళ్తున్నామన్న మంత్రి పొంగులేటి

విజేత, హైదరాబాద్, మే 24 : రాష్ట్రంలో వ్యవసాయ కనెక్షన్లు మినహా అన్ని విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డీఎస్ఎస్) లో చేరాలన్న ప్రతిపాదనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం సమావేశమైన కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కనెక్షన్లు మినహా మిగిలిన అన్ని గృహ, వాణిజ్య కనెక్షన్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయనున్నారు.



గత ప్రభుత్వ ఒప్పందాన్నే అమలు చేస్తున్నాం – మంత్రి పొంగులేటి

కేబినెట్ సమావేశం అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్..

2

# హైదరాబాద్‌లో కార్ రేసర్ల వీరంగం..

### - అడ్డుకున్న కానిస్టేబుల్‌కు గాయం



- హైదరాబాద్ మాదాపూర్‌లో అర్ధరాత్రి కార్ రేసింగ్‌ల హల్‌చల్
- అడ్డుకున్న కానిస్టేబుల్‌ను కారుతో ఢీకొట్టిన యువకుడు
- ప్రమాదంలో కానిస్టేబుల్ రమేష్ చేతికి ఫ్రాక్చర్
- కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న సైబరాబాద్ పోలీసులు

విజేత, హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ఐటీ హబ్ మాదాపూర్‌లో యువకులు మరోసారి బరితెగించారు. అర్ధరాత్రి కార్ రేసింగ్‌తో హల్‌చల్ సృష్టించారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఓ పోలీస్ కానిస్టేబుల్‌ను కారుతో ఢీకొట్టడంతో అతడి చేతికి ఫ్రాక్చర్ అయింది. మాదాపూర్‌లోని నిలోఫర్ కేఫ్ సమీపంలో కొందరు యువకులు కార్ రేసింగ్, స్టంట్లు చేస్తూ గందరగోళం సృష్టించారు. మోడిఫైడ్ సైలెన్సర్‌తో ఓ కారు బీభత్సం సృష్టిస్తుండగా, లాఠీలతో ఉన్న ముగ్గురు పోలీసులు దానిని ఆపేందుకు ప్రయత్నించారు. కారు ఆగకపోవడంతో వెంబడించారు. ఈ క్రమంలో రమేష్ అనే కానిస్టేబుల్ కారును ఆపే ప్రయత్నం చేయగా, డ్రైవర్ ఉద్దేశపూర్వకంగానే అతడిని ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో కానిస్టేబుల్ చేతికి గాయమైంది. కారు డ్రైవర్‌ను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయిన వీడియోలో, ఈ రేసింగ్ చూసేందుకు చాలా మంది యువకులు రోడ్డుపై గుమిగూడినట్లు కనిపించింది. వారాంతాల్లో ఐటీ కారిడార్‌లో యువకులు ప్రమాదకరమైన కార్, బైక్ రేసింగ్‌లకు పాల్పడటం సాధారణమైపోయింది. పోలీసులు ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా వారు పట్టించుకోవడం లేదు.

### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 294 మందిపై కేసులు

ఇదిలా ఉండగా, వారాంతంలో సైబరాబాద్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో 294 మంది పట్టుబడ్డారు. వీరిలో 255 మంది ద్విచక్రవాహనదారులు, 34 మంది కార్ డ్రైవర్లు, ఐదుగురు ఆటో డ్రైవర్లు ఉన్నారు. పట్టుబడిన వారందరినీ కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు. తాగి వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే, భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 105 ప్రకారం 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించనున్నట్లు పోలీసులు హెచ్చరించారు.

# ఆ మూడు దేశాలకు వెళ్లకండి..

### భారత పౌరులకు కేంద్రం హెచ్చరిక



- ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో మూడు ఆఫ్రికా దేశాలకు వెళ్లొద్దని వార్నింగ్
- కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్‌లకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని స్పష్టీకరణ
- ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటన
- బుండిబుగ్యో రకం ఎబోలాకు వ్యాక్సిన్, చికిత్స లేవని వెల్లడి

2

# జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

- జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం
- రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల
- పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



విజేత , హైదరాబాద్, మే 24 : తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆ దేశించార ని తెలిపారు.

# 'కాక్రోచ్ జనతా పార్టీ'పై టీడీపీ స్పందన




2

# హిందూ మహాసముద్రంలో భారీ 'గ్రావిటీ హోల్'.. వీడిన మిస్టరీ!



2

# నేటి నుంచి 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్ర

### - రఘునందన్ రావు



- రైతులతో రాజకీయాలు చేయడం రేవంత్ కు అలవాటుగా మారిందన్న రఘునందన్ రావు
- అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదికలను చూసి ప్రజలకు సీఎం తప్పుడు సమాచారం ఇస్తున్నారని విమర్శ
- ప్రభుత్వ వైఫల్యాలపై నేరుగా రైతులతోనే మాట్లాడిస్తామన్న బీజేపీ ఎంపీ

2

# మే 30న క్రమశిక్షణ కమిటీ ముందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి : మల్లు రవి

- పార్టీ క్యాడర్ అంతా కలిసి పనిచేయాలన్న మల్లు రవి
- ప్రస్తుతం ఎమ్మెల్యే యశస్విని విదేశాల్లో ఉన్నారని వెల్లడి
- ఇరు వర్గాల మధ్య సమస్యలను పరిష్కరిస్తామన్న రవి



విజేత,హైదరాబాద్ : పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో తలెత్తిన అంతర్గత విభేదాల పరిష్కారానికి అధిష్ఠానం రంగంలోకి దిగింది. పార్టీ బలోపేతం కోసం నేతలు, క్యాడర్ అంతా కలిసి పని చేయాలని ఎంపీ, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిణామాలపై హైదరాబాద్‌లో స్థానిక నేతలతో భేటీ అయిన ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ వివాదానికి సంబంధించి ఝాన్సీ రెడ్డి క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరయ్యారని, అయితే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రస్తుతం విదేశాల్లో..

మిగతా 2 లో..

# ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనం - నారా లోకేష్



- విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ రద్దు కాలేదని ప్రభుత్వం స్పష్టీకరణ
- పశ్చిమాసియా యుద్ధం కారణంగా నెలరోజులు ఆలస్యం
- పాఠశాలలు తెరిచేనాటికి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ
- యూనిఫాం, బూట్లు, బ్యాగ్‌ల సరఫరాకు కొంత సమయం
- వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్న మంత్రి నారా లోకేష్

☞ 2

## ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనం - నారా లోకేష్

మొదటిపేజీ తరువాయి..
విజేత, మంగళగిరి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పూర్తిగా నిలిపివేసిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఈ ప్రచారం వందశాతం అవాస్తవమని, కిట్ల పంపిణీని ఆపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొన్ని అంతర్జాతీయ కారణాల వల్ల కిట్ల సరఫరాలో సుమారు నెల రోజుల జాప్యం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం నిజాయతీగా జాప్యం గురించి వెల్లడిస్తే, దానిని వక్రీకరించి అసలు కిట్లే ఇవ్వరంటూ వైసీపీ పార్టీ విష ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనమని విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ముడిసరుకుల ధరలు పెరగడం, రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో యూనిఫాం క్లాత్, బూట్లు, బ్యాగుల సరఫరా ఆలస్యమవుతోందని విద్యాశాఖ అధికారులు తెలిపినట్లు లోకేష్ వివరించారు. అయితే, జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ కచ్చితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన వస్తువులను కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేసేందుకు అధికారులు తయారీ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని లోకేష్ పేర్కొన్నారు.

## నేటి నుంచి 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్ర
### - రఘునందన్ రావు

విజేత, హైదరాబాద్ : రాష్ట్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రేపటి నుంచి 'రైతు గోస – బీజేపీ భరోసా' పేరిట ప్రత్యేక యాత్రను చేపట్టబోతున్నట్లు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు. ఈ యాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున పాల్గొంటారని ఆయన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి రైతులతో రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎనభై శాతం ధాన్యం కొనుగోలు ఎక్కడ జరిగిందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదికలను చూసి సీఎం ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఆయనకు నచ్చిన జిల్లాకు వెళ్లి క్షేత్రస్థాయిలో నేరుగా రైతులతో మాట్లాడితే, కొనుగోళ్లు ఎంతవరకు జరిగాయో అసలు నిజాలు తెలుస్తాయని హితవు పలికారు. ఈ రెండు రోజుల యాత్రలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల మీద తాము నేరుగా రైతులతోనే మాట్లాడిస్తామని రఘునందన్ రావు పేర్కొన్నారు. తాము రాజకీయాలు చేయాలనుకుంటే వేరేలా చేస్తామని, కానీ తమకు కావాల్సింది కేవలం అన్నదాతల సంక్షేమమేనని స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మే 30న క్రమశిక్షణ కమిటీ ముందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి - మల్లు రవి

మొదటిపేజీ తరువాయి..
ఉండటం వల్ల రాలేకపోయారని తెలిపారు. ఎమ్మెల్యే తిరిగొచ్చిన తర్వాత ఇద్దరూ కలిసి మే 30వ తేదీన కమిటీ ముందుకు హాజరు కావాలని సూచించినట్లు మల్లు రవి పేర్కొన్నారు. పాలకుర్తిలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారంటూ స్థానిక నేతలు హరిప్రసాద్, కృష్ణ కిషోర్‌లపై ఎమ్మెల్యే వర్గం ఫిర్యాదు చేయగా.. మరోవైపు ఎమ్మెల్యే, ఝాన్సీ రెడ్డిలు క్యాడర్‌ను పట్టించుకోకుండా వేధిస్తున్నారంటూ కౌంటర్ ఫిర్యాదులు అందాయని ఆయన వివరించారు. ఇప్పటికే కిషోర్, హరిప్రసాద్‌లకు షోకాజ్ నోటీసులు ఇవ్వగా, వారు ఆధారాలతో సమాధానం ఇచ్చారన్నారు. ఈ సమస్యపై జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు స్థానిక నేతలతో కలిసి చర్చించి, ఇరు వర్గాల మధ్య సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని మల్లు రవి స్పష్టం చేశారు.



## ఉచిత విద్యుత్ రద్దుకే వ్యవసాయ మోటార్లకు మీటర్లు
### - కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ఫైర్

మొదటిపేజీ తరువాయి.. ఏర్పాటు చేయాలని చూస్తున్నారని తెలిపారు. గతంలో ప్రధాని మోదీ ఎంత ఒత్తిడి తెచ్చినా, రూ. 30,000 కోట్ల రుణం నిలిపివేసినా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మీటర్లు పెట్టడానికి అంగీకరించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే మీటర్లు బిగించాలని నిర్ణయించిందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ రద్దు అవుతుందని, మోటార్లకు మీటర్లు వస్తాయని తాము హెచ్చరించిన విషయం ఇప్పుడు నిజమవుతోందని అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించకముందే, ఇళ్లకు ప్రీపెయిడ్ మీటర్లు రాకముందే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అరాచకాలతో పాలన సాగిస్తోందని, ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అవకాశం వచ్చినప్పుడు కచ్చితంగా బుద్ధి చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి
### - ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి

- **జగన్ తో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పారన్న ప్రొఫెసర్ నాగేశ్వర్**
- **ఈ విషయాన్ని పవన్ జనసేన నేతలతో చెప్పారని వెల్లడి**
- **ప్రొఫెసర్ నాగేశ్వర్ వైసీపీ తొత్తు అంటూ జనసైనికుల మండిపాటు**
- **పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు.. కేసులు నమోదు**



విజేత, హైదరాబాద్ : జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కూటమి ప్రభుత్వంపై ప్రముఖ రాజనీతి విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు 2 తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. వైసీపీ అధినేత జగన్‌ను అరెస్ట్ చేయాలంటూ పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరినట్టు... జగన్ మనకు లాంగ్ టైమ్ ఫ్రెండ్, ఆయన తో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పినట్టు ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కామెంట్స్‌ను జనసేన పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఆయన వైసీపీకి తొత్తుగా మారి అవాస్తవాలు మాట్లాడుతున్నారంటూ సోషల్ మీడియాలో జనసైనికులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడమే కాకుండా, ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు చేయడంతో కేసులు కూడా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న ప్రొఫెసర్ నాగేశ్వర్, తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు బేషరతుగా ప్రకటించారు. అయినప్పటికీ ఆయనపై నమోదైన కేసులను ఏపీ పోలీసులు ఇంకా కొనసాగిస్తుండడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తాజాగా తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన ఏపీ ప్రభుత్వ తీరును తప్పుబడుతూ ఒక పోస్ట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించిన తర్వాత కూడా, కక్షపూరిత ధోరణితో ఆయనపై కేసులు నమోదు చేసి వేధించడం ఎంతమాత్రం సరికాదని హరీశ్ రావు హితవు పలికారు. భావప్రకటనా స్వేచ్ఛను గౌరవించాలని, ప్రొఫెసర్‌పై పెట్టిన అన్ని కేసులను ఏపీ ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హరీశ్ రావు చేసిన ఈ ట్వీట్‌పై ఏపీ ప్రభుత్వం, జనసేన శ్రేణులు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

## ఆ మూడు దేశాలకు వెళ్లకండి..
### - భారత పౌరులకు కేంద్రం హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి..
విజేత, న్యూ ఢిల్లీ : ఆఫ్రికాలోని కొన్ని దేశాల్లో ప్రాణాంతక ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళనకరంగా మారుతున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం తన పౌరులకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ప్రస్తుతం నివసిస్తున్న లేదా ఆ దేశాలకు ప్రయాణాలు పెట్టుకున్న భారతీయులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ దేశాలకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఆఫ్రికాలోని డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండాలలో 'బుండిబుగ్యో' రకం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందుతున్నట్లు నిర్ధారణ అయింది. దీని తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), ఈ పరిస్థితిని 'అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి'గా (PHEIC) ప్రకటించింది. మే 22న సమావేశమైన డబ్ల్యూహెచ్ఓ అత్యవసర కమిటీ, వ్యాధి సోకిన ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులను ఎంట్రీ పాయింట్ల వద్ద నిశితంగా పరిశీలించాలని, వివరించలేని జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి, నివేదించాలని సిఫార్సు చేసింది. అదేవిధంగా ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (ఆఫ్రికా సీడీసీ) కూడా దీనిని ఖండాంతర భద్రతకు సంబంధించిన ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది. ఎబోలా అనేది బుండిబుగ్యో వైరస్ జాతి వల్ల కలిగే ఒక రకమైన వైరల్ హెమరేజిక్ ఫీవర్. ఇది అధిక మరణాల రేటుతో కూడిన తీవ్రమైన వ్యాధి. ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ నిర్దిష్ట వైరస్ జాతిని నివారించడానికి లేదా చికిత్స చేయడానికి ఇప్పటివరకు ఎలాంటి వ్యాక్సిన్లు గానీ, నిర్దిష్ట మందులు గానీ ఆమోదం పొందలేదు. కాంగో, ఉగాండా దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న దక్షిణ సూడాన్ వంటి దేశాలకు ఈ వ్యాధి వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం ఈ మూడు దేశాలకు ప్రయాణాలపై ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది. ఇప్పటికే అక్కడ ఉన్నవారు స్థానిక ఆరోగ్య అధికారుల మార్గదర్శకాలను కఠినంగా పాటించాలని, వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అయితే, భారత్‌లో ఇప్పటివరకు ఈ రకం ఎబోలా వైరస్ కేసు ఏదీ నమోదు కాలేదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయినప్పటికీ అంతర్జాతీయ ప్రయాణికుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది.

## 'కాక్రోచ్ జనతా పార్టీ'పై టీడీపీ స్పందన

మొదటిపేజీ తరువాయి..
విజేత, అమరావతి : సోషల్ మీడియాలో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న వ్యంగ్యాస్త్ర ఉద్యమం 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ)పై టీడీపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉద్యమం యువతలో నెలకొన్న నిజమైన ఆకాంక్షలు, ముఖ్యంగా ఉద్యోగాల విషయంలో వారికున్న నిరాశకు అద్దం పడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. దీన్ని కేవలం హాస్యంగా కొట్టిపారేయకుండా, విధాన రూపకర్తలు తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశంగా ఆయన పేర్కొన్నారు. యువత అంచనాలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాల్సిన అవసరాన్ని ఈ పరిణామం సూచిస్తోందని పల్లా అన్నారు. ఉద్యోగాల కల్పన, ఆర్థికాభివృద్ధి, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు యువత భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని ఆయన ప్రశంసించారు. అదే సమయంలో, ఆన్‌లైన్ వేదికలపై జరిగే చర్చల విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని, బాహ్య శక్తులు ఈ పరిస్థితిని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షంగా, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందని పల్లా స్పష్టం చేశారు.

## హిందూ మహాసముద్రంలో భారీ 'గ్రావిటీ హోల్'.. వీడిన మిస్టరీ!

మొదటిపేజీ తరువాయి..
విజేత, అమరావతి : హిందూ మహాసముద్రంలో, ముఖ్యంగా భారతదేశానికి నైరుతి దిశలో, ఓ భారీ 'గ్రావిటీ హోల్' ఉన్న విషయం చాలా కాలంగా శాస్త్రవేత్తలకు తెలుసు. ఇది నిజమైన గొయ్యి కాదు, గురుత్వాకర్షణ శక్తి చాలా బలహీనంగా ఉన్న ప్రాంతం. ఈ భౌగోళిక అద్భుతం వెనుక ఉన్న రహస్యాన్ని ఛేదించేందుకు జరిపిన పరిశోధనల్లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. భూమి అంతర్భాగంలోని సంక్లిష్ట ప్రక్రియలే దీనికి కారణమని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. దాదాపు 30 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతంలో, భూ గురుత్వాకర్షణ శక్తి సాధారణం కంటే చాలా తక్కువగా ఉంటుంది. దీని ఫలితంగా, ప్రపంచ సగటుతో పోలిస్తే ఇక్కడ సముద్ర మట్టం సుమారు 106 మీటర్ల వరకు లోతుగా ఉంటుంది. భూమి అంతర్భాగంలోని మాంటిల్ పొరల నుంచి పైకి వస్తున్న అత్యంత వేడి, తక్కువ సాంద్రత కలిగిన శిలాద్రవమే (ప్లూమ్స్) ఈ గురుత్వాకర్షణ వ్యత్యాసానికి కారణమని తాజా కంప్యూటర్ నమూనాలు తేల్చాయి. కోట్ల సంవత్సరాల క్రితం, భారత ఫలకం ఉత్తరం వైపు కదులుతున్నప్పుడు పురాతన 'టెథిస్' మహాసముద్రం మూసుకుపోయింది. ఈ క్రమంలో సముద్రపు ఫలకాలు భూమి లోపలికి చొచ్చుకుపోయి మాంటిల్ పొరలను తాకాయి. ఈ ఒత్తిడికి ఆఫ్రికా కింద ఉన్న భారీ ఉష్ణ ప్రాంతం (ఆఫ్రికన్ సూపర్ ప్లూమ్) నుంచి వేడి పదార్థాలు పైకి నెట్టబడి, భారత మహాసముద్రం కిందకు చేరాయి. ఈ తక్కువ సాంద్రత కలిగిన పదార్థాల వల్ల ఆ ప్రాంతంలో ద్రవ్యరాశి తగ్గి, గురుత్వాకర్షణ బలహీనపడింది. ఈ 'గ్రావిటీ హోల్' ఉనికిని తొలిసారిగా 1940లలో నౌకల ద్వారా గుర్తించగా, తర్వాత ఉపగ్రహాల ద్వారా నిర్ధారించారు. దీనివల్ల మానవులకు గానీ, నౌకాయానానికి గానీ ఎలాంటి ప్రమాదం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే, భూమి అంతర్భాగ నిర్మాణం, టెక్టోనిక్ ప్లేట్ల కదలికలను అర్థం చేసుకోవడానికి, అలాగే ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థల కచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి ఈ పరిశోధనలు ఎంతగానో ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు.

విజేత రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

# వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం

- మే 29-31 తేదీల్లో యాదగిరిగుట్టలో వికలాంగుల చట్టలపై రాష్ట్ర సదస్సు

విజేత, ఇబ్రహీంపట్నం : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా సదస్సు ఇబ్రహీంపట్నం లో జిల్లా ఆధాక్షులు ఆశన్నగారి భుజంగారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.పి.ఆర్.డి రాష్ట్ర ఆధక్షులు కురువునేలి వెంకట్ వికలాంగుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలరస్తున్నాయని అన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులు అమలు కావడం లేదని అన్నారు. 2026 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, ఐక్య రాజ్య సమితి హక్కుల ఒప్పంద పత్రం, నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్, మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపుకోసం వికలాంగులు ఎదురుచూస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు. వికలాంగులపై జరుగుతున్న వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. మహిళా వికలాంగులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. స్థానిక సంస్థలలో వికలాంగులకు నామినేటెడ్ పోస్టులలో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు సహాయ పరికరాలు పంపిణి చేయాలని డిమాండ్ చేశారు, వికలాంగుల కోసం ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో



ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, మే 29-31 తేదీలలో భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో వికలాంగుల చట్టలపై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు, జిల్లా ఉపాధక్షులు కసాల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు మొఘదటి ప్రమోద్ కుమార్, మధునాలా యాదయ్య, అరేగా బాషా పండు, రంగారెడ్డి దానయ్య లేచాల్ కావలి ఎల్లయ్య, నారాయణ, అచ్చన కుమార్, సుభాష్, మనిలా, అంసమ్మ, లక్ష్మమ్మ, మురళీ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యం

- ప్రజలకు అండగా ఉండేది టిఆర్ఎస్ మాత్రమే
- బాధిత పీడిత ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ టిఆర్ఎస్
- టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, జిల్లా అధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్

విజేత, వికారాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కల్వకుంట్ల కవిత సారథ్యంలో పాంచజన్యంతో స్థాపించబడిన తెలంగాణ రక్షణ సేన పార్టీ, రాష్ట్రంలోని బాధిత, పీడిత ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ అని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్,వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సంక్షేమం, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా పార్టీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు "వికారాబాద్ జిల్లా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ"



కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అబ్జర్వర్ కొల్ల శ్రీనివాస్, తాండూర్ నియోజకవర్గ ఇంచార్జి వీరమణి, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి జనార్దన్ వికారాబాద్ నాయకులు మనోజ్ కుమార్, సిద్దు, గణేష్, చింటూ, మర్పల్లి నాయకులు చంద్రశేఖర్, జయప్రకాశ్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ అంతం బిఆర్ఆర్ పాడేషన్ పంతం

- ప్రభుత్వం మాదకదర్వ్యాల నుండి యువతను రక్షించాలి
- బిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బూడిద రామ్ రెడ్డి
- ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారములు.

విజేత, ఇబ్రహీంపట్నం : జర్నలిస్టుల మనో భావాలను దెబ్బతీసేలా, వారి వృత్తిని కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉక్కుల అశోక్ అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పాత్రికేయులు శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సీఐ మద్ది మహేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. సమాజంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్టులపై ఆర్.ఎం.పి డాక్టర్ ఉక్కుల అశోక్ అనే వ్యక్తి వాట్సాప్ గ్రూపులో పోస్టులు పెడుతూ.. తన వార్తలు ఎవరు రాయడం లేదని, జర్నలిస్ట్ లను ఉద్దేశపూర్వకంగా, తప్పుడు ఉద్దేశాలతో, నానా బూతులు తిడుతూ, అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఏ ఒక్కనాడు కనీసం ప్రెస్ మీట్ పెట్టని ఆర్ఎంపీ డాక్టర్ ఉక్కుల అశోక్ వార్తలు ఎలా రాస్తారు అని జర్నలిస్టులు ఖండించారు. బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న జర్నలిస్టుల ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రవర్తించిన సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల క్షేత్ర స్థాయిలో పని చేసే విలేకరుల భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు పత్రాన్ని




అందజేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతామని, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చండిశ్వర్, చెరుకూరి మల్లేష్, మొలుగు శ్రీనివాస్, హనుమంతు సుదర్శన్, నల్లోల కిషన్, చక్రి గౌడ్, పి.నరేందర్, బస్వాపురం దశరథ, పి.బుగ్గ రాములు, చెనమోని గోపాల్, అలంపల్లి సురేష్ పాల్గొన్నారు.

# అక్రమ షెడ్లకు అడ్డాగా ఇందిరాగాంధీ కో-ఆపరేటివ్ సొసైటీ

- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల మండిపాటు
- అనుమతులు లేకుండానే నిర్మాణాలు – లక్షల్లో మున్సిపల్ ఆదాయానికి గండి

విజేత, రాజేంద్రనగర్ : అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఇందిరాగాంధీ కో–ఆపరేటివ్ సొసైటీ అక్రమ షెడ్ల నిర్మాణాలకు కేంద్రబిందువుగా మారిందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ షెడ్లు, కమర్షియల్ షాపులు నిర్మిస్తూ కొందరు యజమానులు యథేచ్ఛగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రధానంగా రేకుల పైకప్పులతో వేగంగా నిర్మాణాలు చేపట్టి, వాటిని అద్దెకు ఇచ్చి లక్షల్లో ఆదాయం పొందుతున్నారని ఆరోపిస్తున్నారు. అయితే ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం మౌనంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.భారీ స్థాయిలో నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించకపోవడంతో మున్సిపల్ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిసినా, కొందరు ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమార్కులు నిర్భయంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు పలుమార్లు ప్రకటించినా, అమలు మాత్రం శూన్యంగా మారిందని స్థానికులు అంటున్నారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేయకపోవడం వల్లే అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయని అభిప్రాయపడుతున్నారు.ఫిర్యాదులు చేసినప్పటికీ కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, అక్రమ షెడ్ల తొలగింపుపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వాటిని ప్రోత్సహిస్తున్న అధికారులపై కూడా విచారణ జరిపించాలని స్థానికులు








డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్ట్ బస్వాపురం దశరథ తల్లి యాదమ్మకు నివాళులు అర్పించిన జర్నలిస్టులు



విజేత, ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం నయా తెలంగాణ జర్నలిస్ట్ బస్వాపురం దశరథ తల్లి బస్వాపురం యాదమ్మ ఆకస్మిక మరణ వార్త విషయం తెలుసుకొని ఆదివారం ఉదయం టీయుడబ్ల్యూజే (హెచ్–143) యూనియన్ ఆధ్వర్యంలో ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి ఇబ్రహీంపట్నం టియుడబ్ల్యూజే (143) యూనియన్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మొలుగు శ్రీనివాస్, తెంజు నియోజకవర్గ అధ్యక్షులు వరికుప్పల అశోక్, సీనియర్ జర్నలిస్ట్ లు టీ.ఎం.చండిశ్వర్, చెరుకూరి రాజు, చెరుకూరి మల్లేష్, హనుమంతు సుదర్శన్, నల్లోల్ల కిషన్, అల్లంపల్లి సురేష్, మడుపోజు మహేష్ చారి, సొప్పరి యాదగిరి, చెనమోని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకోల్ అమీర్పేట్ రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



విజేత, మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్పేట్ నుండి కల్వకోల్ కి వెళ్లే రోడ్డు పనులు పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ , మాజీ సర్పంచ్ తమాస్ రెడ్డి, ఈ సందర్భంగా మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ని రోడ్డు పండ్లతో పాటు మా గ్రామ అభివృద్ధి కోసం మీ యొక్క సహకారం మాకు అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మాజీ సర్పంచ్ తమాసి రెడ్డి , ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్, బొజ్జం చంద్రయ్య, బక్కని రవి మాదిగ, పార్వతాయల్ గౌడ్, అరడి వెంకటేష్,గుర్రంపల్లి మల్లేష్,బక్కని అశోక్, జంపుల రాఘవేందర్, బక్కని రాజు, బక్కని



సుమన్, ఆశపల్లి శంకరయ, బడుసు ప్రవీణ్, బొజ్జం కుమార్, అరడి రాఘవేందర్, కావలి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

- సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా 11 కె.వి ఫీడర్లకు విద్యుత్ నిలిపివేత

విజేత,చొప్పదండి: చొప్పదండి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం 25.05.2026 తేదీన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. చొప్పదండి సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని 11 కె.వి ఫీడర్లకు ఉదయం 7:00 గంటల నుండి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని, అంతరాయానికి అసౌకర్యానికి చింతిస్తున్నామని చొప్పదండి ఆపరేషన్ ఏఈ విజ్ఞప్తి చేశారు.



విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్,
ములుగు, భూపాలపల్లి, జనగాం

## గౌడ సంఘ భవన మరమ్మతులకు రూ.5 లక్షలు మంజూరుచేసి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి

**- కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్**



విజేత, చొప్పదండి: చొప్పదండి పట్టణ గౌడ సంఘ భవన పూర్తి మరమ్మతులకు ఐదు లక్షల రూపాయలు 5,00,000/- మంజూరు చేసి ఆదివారం ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన చొప్పదండి శాసన సభ్యులు,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యంకి చొప్పదండి గౌడ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజాన పురం చందు, 12 వ వార్డ్ కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర మల్లేశం గౌడ్, కౌన్సిలర్లు కొట్టే సునిత అశోక్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్, ఒలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, నాయకులు బూరుగు కుమారస్వామి గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, గౌడ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం రంగంలోకి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలకు స్వయంగా లారీలను తీసుకువచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి**





విజేత,చొప్పదండి : చొప్పదండి నియోజక వర్గం గంగాధర, మధురానగర్ వద్ద కరీంన గర్ జగిత్యాల జాతీయ రహదారిపై లారీలను ఆపి ధాన్యం మిల్లులకు తరలించ డానికి సహకరించాలని లారీ యజమాను లను కోరిన ఎమ్మెల్యే. కొను గోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చిన హామీని మర్చిపో కుండా కొనుగోలు కేంద్రాలపై నిత్యం పర్య వేక్షణ చేస్తూ రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. కేంద్రాల్లో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం లారీల కొరతతో మిల్లులకు తరలించడం ఇబ్బందిగా మారింది. రైతుల ఇబ్బందులను గ్రహించిన ఎమ్మెల్యే వారి ఇబ్బందులను తీర్చడానికి స్వయంగా రంగం లోకి దిగారు. ఆదివారం గంగాధర మం డలం మధురానగర్ చౌరస్తాకు సమీపం లో కరీం నగర్ జగిత్యాల జాతీయ రహదారిపై వెళుతున్న లారీలను మంగపేట చెక్పోస్ట్ వద్ద ఎమ్మెల్యే ఆపారు. కొనుగో లు కేంద్రాల నుండి ధాన్యం తరలింపుకు సహకరించా లని లారీల యజమానులతో మాట్లాడారు. అంతేకాకుండా తానే లారీలో కూర్చుని స్వయంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువె ళ్లారు. లారీ లోడింగ్ తర్వాత మిల్లులకు తర లించిన వెంటనే అన్లోడ్ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా నిత్యం చొప్పదండి నియోజక వర్గం లోని కొనుగోలు కేంద్రాలను అధికా రులతో కలిసి పర్యవేక్షిస్తూ రైతుల ఇబ్బందు లను ఎప్పటికప్పుడు తొలగిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్



విజేత ఇల్లంతకుంట : మండలంలోని ఇల్లం తకుంట,వంతడుపుల, , జంగం రెడ్డిపల్లి, అనంతారం, పెద్ద లింగాపూర్, చిక్కుడువా నిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు పరిస్థితులను అడిగి తెలుసుకు న్నారు.రైతులు పలు రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, త్వరలో వర్షాలు పడే అవకాశం ఉండటంతో ధాన్యం తడిసిపోయి, నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన వరి ధాన్యం కొనుగో ళ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కేంద్రాల వద్ద రోజుల తరబడి వేచి ఉండకుండా తగిన సిబ్బంది, రవాణా వాహనాలు ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పండుగ లక్ష్మణ్,మండల ప్రధాన కార్యదర్శి పినికాస్ అనిల్, నాయకులు, వార్డ్ సభ్యులు, నాయిని శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

## రాయితీ పై రైతులకు జిలుగు వితనాలు - జిప్సం

- **నేటి నుండి పంపిణీ**
- **రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
- **వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రాజ్**



విజేత, పాపన్నపేట : రైతులు సేంద్రియ సాగు వైపు మళ్లేలా ప్రోత్సహించడానికి, వ్యవసాయ శాఖ ద్వారా జీలుగు విత్తనాలను 50% సబ్సిడీ పై అందుబాటులోకి తీసుకొచ్చిందని పాపన్నపేట మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రాజు తెలిపారు. రైతుల కు జీలుగు విత్తనాలు 30 కిలోల బస్తా 50 శాతం సబ్సిడీ పై కేవలం రూ.2452/- కే అందుబాటులో ఉన్నాయ ని తెలిపారు. ఒక 30 కిలోల బస్తా 2.50 ఎకరాలకు సరిపో తుందన్నారు. సోమవారంఉదయం 10.00 గంటల నుంచి పంపిణీ ప్రారంభమవుతుం దన్నారు.జీలుగు విత్తనాల ప్రయోజనాలను వివరించారు.భూసారం పెరుగుదల జీలుగు విత్తనాలను చల్లిన 35 నుంచి 45 రోజుల తర్వాత పూత రాకముందే నేలలో కలియ దున్నినట్లయితే, సుమారు 12 టన్నుల జీవ పదార్థం నేలలోకి చేరుతుంది. దీనివల్ల సేంద్రియ కర్బన పదార్థం పెరిగి, భూమి సార వంతమవుతుంది. సూక్ష్మజీవులు పెంపకం జీవపదార్థం పెరగడం వల్ల నేలలో మొక్కల కు మేలు చేసే సూక్ష్మజీవులు, వానపాముల సంఖ్య పెరుగుతుందన్నారు.పంట మార్పిడి జరగడం వల్ల వరిలో వచ్చే కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు, సుడిదోమ వంటి తెగుళ్ల ఉధృతి తగ్గుతుందని తెలిపారు.ఎరువుల వాడకం తగ్గింపు అవుతుందన్నారు.జీలుగు మొక్క గాలిలోని నత్రజనిని నేలలో నిక్షిప్తం చేయడం ద్వారా యూరియా వంటి రసాయన ఎరువుల వాడకం తగ్గుతుందని వివరించారు. ఈ పద్ధతి వల్ల నేల నీటిని నిల్వ చేసుకునే శక్తి పెరుగుతుందన్నారు.జిలుగు విత్తనాలు కావల్సిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో పాపన్న పేట మండల వ్యవసాయ అధికారి కార్యాలయంనకు వచ్చి ఆన్లైన్ పర్మిట్ ద్వారా విత్తనాలను కొనుగోలు చేయవచ్చునని తెలిపారు. క్షార నేలల పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం రైతులకు జిప్సం 90 శాతం సబ్సిడీ పైన అందుబాటులోనికి తీసుకొచ్చిందని వివరించారు.జిప్సం పై వివరించారు.పి హెచ్ 8.2 కంటే ఎక్కువ ఉన్న నేలలు క్షార నేలలు అవుతాయన్నారు. ఇలాంటి నేలల్లో పంటల పెరుగుదల తగ్గుతుందన్నారు.జిప్సం వాడకం వల్ల లాభాలు ఉన్నాయన్నారు.క్షారత్వం తగ్గి నేల మెరుగుపడుతుందని,నేల సారవంత పెరుగుతుందన్నారు.సూక్ష్మ పోషకాలు లభ్యత మెరుగుపడుతుందని, పంట దిగుబడి నాణ్యత పెరుగుతుందని తెలిపారు.రెండో పంట సాగుకు అనుకూలం అవుతుందన్నారు.రైతుల ఆదాయం గణనీయంగాపెరుగుతుందని పేర్కొన్నారు.1 ఎకరానికి సగటున 01 టన్ను జిప్సం అవసరం అన్నారు. పిజెటి ఎస్ఎయు సూచనల ప్రకారం నేల రకం మరియు నేల పి హెచ్ ఆధారంగా 2.5 నుండి 16 టన్నుల వరకు జిప్సం అవసరం కావచ్చునని తెలిపారు. పథకం వివరాలు వివరించారు. సాయిల్ హెల్త్ అండ్ ఫర్టిలిటీ స్కీం పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు (90:10) నిధుల భాగస్వామ్యంతో హెచ్ ఎ సి ఎ ద్వారా జిప్సం సరఫరా చేయబడుతుందన్నారు. జిప్సం పూర్తి ధర (01 టన్నుకు రూ. 5,340/- కాగాకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చు రాయితీ ధర (01 టన్నుకు) 90 శాతం సబ్సిడీ రూ.4806/-, రైతు చెలించవలసిన ధర (01 టన్నుకు) (10%)- రూ.534/- అని తెలిపారు. జిప్సం కావలసిన రైతులు ఒక మెట్రిక్ టన్నుకు రూపాయలు 534/- చొప్పున హెచ్ ఎ సి ఎ లిమిటెడ్ హైదరాబాద్ వారి పేరు పై డిడి తీసి రైతులు వారు తీసిన డి.డి. తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు వారి అప్లికేషన్ ను మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందించాలని కోరారు.

### కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో
## గ్రామదేవతలకు పూజలు



విజేత, గణపురం : గణపురం మండలం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అధిక జేష్ఠ మాసం నవమి ఆదివారం పర్వదిన సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృత అభిషేకంతో పాటు పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామదేవతల పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.

## విలాసాగర్ చెరువులో మట్టి మాఫియా ఆగడాలు

**- అధికారుల సహకారంతో అక్రమ తవ్వకాలు**



విజేత కరీంనగర్ ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా విలాసాగర్ చెరువులో ప్రభుత్వ సెలవు దినాల్లోనూ మట్టి మాఫియా ఆగడాలు సాగుతున్నాయి కొంతమంది అధికారుల సహకారంతో కాంట్రాక్టర్లు నిబంధనలు ఉల్లంఘించి పెద్ద ఎత్తున మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి సిపిఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ మాట్లాడుతూ ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటల వరకే తవ్వకాలు జరిపేలా నిబంధనలు కఠిన తరం చేయాలని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి చెరువులను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అందుకు 100 కు డయల్ చేస్తే పోలీసులు వచ్చారని ఆయన తెలిపారు.

## డివివో గా పదోన్నతి పొందిన శ్రీనివాస్ గౌడ్ కు ఘన సన్మానం



విజేత ఇల్లంతకుంట: మండలంలో గతంలో ఎంపిడిఓ గా విధులు నిర్వర్తించిన గున్నాల శ్రీనివాస్ గౌడ్ డివివో గా సిద్దిపేట జిల్లా విజిలెన్స్ అధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా ఆదివారం వల్లంపట్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక సిడిపివో నాయిని ఎల్లయ్య, మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్,సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్,మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాస్ యాదవ్,కట్ట నర్సింహా రెడ్డి,నాయిని ధర్మయ్య, నాయిని రమేష్, నేరెళ్ల శ్రీనివాస్,నాయిని మల్లేశం, పులి మల్లేశం,కీసరి రవి,నేరెళ్ల రాజు కాసారపు పర్శరాములు, నాయిని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



విజేత
కరీంనగర్
కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

# రెమ్యూనరేషన్ చెల్లించాలని లెక్చరర్ల నిరసన






విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల తమ పెండింగ్ రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని కోరుతూ నిరసన తెలిపారు కరీంనగర్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్ద ప్ల కార్డులు ప్రదర్శించి ఆందోళన చేశారు గత కొన్ని నెలలుగా ఇంటర్ పరీక్షల మూల్యాంకనం స్పాట్ వాల్యూయేషన్ ఇన్విజిలేషన్ డ్యూటీలకు సంబంధించిన రెమినేషన్ చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని విధులు సక్రమంగా నిర్వహించిన నెలల తరబడి చెల్లింపులు జరగలేదని తెలిపారు వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇప్పించగలరని కోరుతున్నాం.

## మామిడి తోటలో భారీ అగ్ని ప్రమాదం - కోటి రూపాయల నష్టం




విజేత కరీంనగర్ ప్రతినిధి : మానకొండూరు నియోజకవర్గం ఎల్లంతకుంట మండలం చిక్కుడువాని పల్లె గ్రామంలో శనివారం పెద్ద అగ్ని ప్రమాదం సంభవించింది గాలి దుమారంతో విద్యుత్ హై టెన్షన్ వైర్లు ఒకదానిపై ఒకటి పడి మంటను చదివేగాయి ఈ మంటలు పక్కనే ఉన్న మామిడి తోటలకు వ్యాపించి కోతకు వచ్చిన మామిడికాయలు చెట్లు పూర్తిగా సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామస్తులు పోలీసులు యూత్ సభ్యులు మంటలను అదుపులోకి తెచ్చారు ఈ ప్రమాదంలో సుమారు నాలుగు టన్నుల మామిడి పంట నష్టపోయి నట్లు రైతు. సర్పంచ్ తెలిపారు.

## సీతారామ గుడిలో ప్రభుత్వ సలహాదారుడి ప్రత్యేక పూజలు



విజేత కరీంనగర్ ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా మానకొండూరు నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం రామాజీపేటలోని సీతారాం గుడిలో ప్రభుత్వ బిసి కమిషన్ సలహాదారుడు వి హనుమంతరావు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కరీంనగర్ టౌన్ అధ్యక్షులు రైతుల అంజలి కుమార్ మానకొండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వెంకటి రామచిపేట గ్రామ సర్పంచ్ భూమయ్య ఉపసర్పంచ్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పారా మిలిటరీ గ్రూప్ సెంటర్ కు గ్రీన్ సిగ్నల్



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లాలో కేంద్ర పారా మిలిటరీ బలగాల గ్రూప్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం భూమికి టాంపులకు ఆమోదం తెలిపింది కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లేఖకు స్పందనగా రుక్మాపూర్ వెల్ది గన్నేరువరం ప్రాంతాల్లో మొత్తం 14 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది ఈ నిర్ణయంతో జిల్లాల్లో కేంద్రపారామెంటరీ పలిగాల గ్రూప్ సెంటర్ ఏర్పాటుకు మార్గం సుగమమైందని తెలిపారు.

## డ్రగ్స్ గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా బోయిన్పల్లి మండలంలో డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణా విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేకత నిఖీలు చేపట్టారు ఇంచార్జ్ ఎస్ఐ ఎలా గౌడ్ నేతృత్వంలో కిరాణా పాన్ షాప్స్ బస్టాండ్ ప్రాంతంలో నార్కోటిగా జాబిలంతో విస్తృతంగా తనిఖీలు చేశారు మత్తు పదార్థాల విక్రయాలు రవాణా పై కఠిన చర్యలు తప్పవని సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు ప్రజల సహకారంతోనే మత్తు నిర్మూలన సాధ్యమని ఎస్సె తెలిపారు ఇతని కిలో ఎస్సై గంగరాజు పోలీస్ సిబ్బందికి పాల్గొన్నారు.

## కరీంనగర్ చికెన్ ధర మరి తగ్గిపోయింది



విజేత, కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లాలో చికెన్ ధరలు ఆదివారం ఈ విధంగా ఉన్నాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో డ్రెస్సుడు చికెన్ కేజీ ధర రూ 209 నుంచి 220 మధ్య ఉండగా స్కిన్లెస్ చికెన్ కేజీ ధర రూ 236 నుంచి రూ 260 పలుకుతుంది అయితే ప్రాంతాన్ని బట్టి ధరల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది ఇది ఇలా ఉంటే ఎండ తీవ్రతకు ప్రజలు షాపుల్లోకి రావడం లేదని ఇంటి వద్దనే ఉండడం వల్ల కూరగాయలకు కూరగాయల భోజనానికి అంకితం అవుతున్నారు ఎండ తీవ్రత కు భయపడి ప్రజలు ఇంట్లోనే ఉంటున్నారు దీనివల్ల చికెన్ షాప్ లో యజమానులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.

## వెంకట్ ఫౌండేషన్ విద్యా పురస్కారాలు ప్రదానం

**- జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ చొప్పదండి విద్యార్థినులకు అవార్డులు**




విజేత, కరీంనగర్ : కరీంనగర్‌లోని వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ గంప వజ్రమ్మ విద్యా పురస్కార్, 3వ వై.ఎఫ్.వై. రఘునాథ్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో చొప్పదండి జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు.పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన శెట్టిపెల్లి సింధు 567 మార్కులు,అమిరిశెట్టి భవ్య శ్రీ 565 మార్కులు,రంగు లక్ష్మీ ప్రసన్న 565 మార్కులు సాధించి వెంకట్ ఫౌండేషన్ విద్యా పురస్కారాలకు ఎంపికయ్యారు. విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్‌తో పాటు ఒక్కొక్కరికి రూ.3,000 నగదు బహుమతిని ఫౌండేషన్ నిర్వాహకులు అందజేశారు.విద్యార్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ బృందం తరపున పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌ను కూడా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అవార్డులు పొందిన విద్యార్థినులను, వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## ఇంధన ధరల బాదుడు - మళ్ళీ పెంపు తప్పదా?



విజేత, కరీంనగర్ ప్రతినిధి : నాలుగేళ్ల విరామం తర్వాత చమురు సంస్థలు మళ్లీ రోజు వారి ధరలను సవరణలు ప్రారంభించారు ము గత పది రోజుల్లోనే పెట్రోల్ పై రూ. 5.35 డీజిల్ పై రూ. 5.24 పెరిగింది అంతర్జాతీయ మార్కెట్ సామాన్యుడికి డిజిల్ ధర పెరగడంతో రవాణా భారంతో నిత్యవసరాలు కూడా పెరిగే ప్రమాదం ఉంది. ఆర్థిక నిపుణుల అంచనా ప్రకారం చమురు సంస్థలు తమ నష్టాలను భర్తీ చేసుకునేందుకు మరిన్ని విడతలుగా ధరలను పెంచే అవకాశం ఉంది ముడి చమురు ధరలు పెరగడంతో నష్టాలనుంచి గట్టెక్కేందుకు చమరు సంస్థలు మళ్లీ ధరల పెంపును ప్రారంభించాయి.

## తెలంగాణలో వడదెబ్బ బీభత్సం : మూడు రోజుల్లో 38 మంది మృతి

**- మరో ఐదు రోజులు రెడ్ అలర్ట్**



విజేత కరీంనగర్ ప్రతినిధి : తెలంగాణలో తీవ్రమైన ఎండలు వడగల్పులు ప్రజలను మణికిస్తు న్నాయి ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఒక్కరోజే వడదెబ్బతో 22 మంది మృతి చెందిన గత మూడు రోజుల్లో మొత్తం 38 మంది ప్రాణాలు కోల్పోయారు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక లు జారీ చేశాయి ప్రజలు మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దని నీళ్ళు ఎక్కువగా తాగాలని సూచించారు తెలుగు రాష్ట్రాల్లో మరో ఐదు రోజులు పాటు కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది దీంతో పలు జిల్లాల్లో రెడ్ అలర్ట్ జారీ అయింది పల్నాడు జిల్లాలో అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేసిన ఇన్చార్జి కలెక్టర్ సంజనాశ్రమ ఆస్పత్రుల్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మందులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు తెలంగాణలోనూ నాలుగు రోజులపాటు తీవ్రమైన వడగాలను కొనసాగుతాయని వాతావరణం శాఖ తెలిపింది కరీంనగర్ పెద్దపల్లి ఖమ్మం నల్గొండ సూర్యాపేట వరంగల్ హనుమకొండ జిల్లాలకు హెచ్చరికలు జారీ అయ్యాయి హైదరాబాదులోనూ వీడి తీవ్రత కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## బక్రీద్ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సిపి.



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ లోని రేకుర్తి సాలె నగర్లోని ఈద్గా బక్రీద్ పోలీస్ కమిషనర్ కౌశలం ఆర్డీవో మహేశ్వర్ రూరల్ విజయ్ కుమార్ కొత్తపల్లి సిఐ కోటేశ్వర్ ఎస్సై చామమూర్తి తాసిల్దార్ లక్ష్మి ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాబ్ కార్పొరేటర్లు ఇబ్రహీం డెకరేటర్ యజమాని తదితరులు పరిశీలించారు. బక్రీద్ సందర్భంగా వేసవికాలం ఈద్గాలో చేయాల్సిన ఏర్పాట్లపై గులాం హుస్సేన్ జిల్లా కలెక్టర్ కు సిపికి సలహాలు సూచనలు చేశారు

## ఎల్ఎండి రిజర్వాయర్ వద్ద యువకుడి అనుమానాస్పద మృతి



విజేత, కరీంనగర్ : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ శివారులోని ఎల్ఎండి రిజర్వాయర్ పరిధిలో సదాశివ పల్లి గ్రామానికి చెందిన జార్తి శ్రీ నిద అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు స్థానికంగా చెట్టుకు ఉరివేసుకొని ఉన్న మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు మృతుడి చేతులు కట్టేసి ఉండడంతో ఇది ఆత్మహత్య లేదా హత్య అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# పాలిసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విజనరి విద్యార్థి అర్ఫాజ్ అలీకి ఎమ్మెల్యే రాగమయి అభినందనలు

విజేత, సత్తుపల్లి : తెలంగాణ పాలిసెట్–2026 ఫలితాల్లో రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించి సత్తుపల్లి ఖ్యాతిని రాష్ట్రవ్యాప్తంగా చాటిన విజనరీ అకాడమీ విద్యార్థి ఎండి. అర్ఫాజ్ అలీని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అభినందించారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షలో 120కి 120 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌ను కైవసం చేసుకున్న అర్ఫాజ్ అలీని ఆదివారం ఆమె ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్, సత్తుపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎండి. రెహానా బేగం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సత్తుపల్లి ప్రాంతానికి రాష్ట్ర స్థాయి తొలి ర్యాంక్ రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో విజనరీ అకాడమీ అధ్యాపక బృందం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అర్ఫాజ్ అలీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన అర్ఫాజ్ అలీ మాట్లాడుతూ, విజనరీ అకాడమీ అధ్యాపకుల మార్గదర్శకత్వం, నిరంతర సాధన మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ విజయాన్ని సాధించగలిగానని తెలిపారు. పోటీ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ, క్రమబద్ధమైన ప్రణాళిక తన విజయానికి దోహదపడిందన్నారు.విజనరీ అకాడమీ ప్రిన్సిపాల్ జొన్నలగడ్డ రాజు, విశ్వశాంతి ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, డైరెక్టర్ నరుకుళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ, తమ సంస్థలో మార్కులు, ర్యాంకులకే పరిమితం కాకుండా విద్యార్థులకు సబ్జెక్టులపై లోతైన అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి



సారిస్తామని తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో నాణ్యమైన బోధన అందిస్తున్నామని పేర్కొన్నారు.విద్యార్థి తండ్రి అఫ్జల్ మాట్లాడుతూ, విజనరీ ఉపాధ్యాయుల సహకారంతో తన కుమారుడు ఎస్ఎస్సీలో 573 మార్కులు సాధించడంతో పాటు పాలిసెట్‌లో గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాల్లో పూర్తి మార్కులు సాధించి మొత్తం 120కి 120 మార్కులు పొందాడని తెలిపారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షుడు చల్లగుళ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు చెన్నారావు, పలువురు కౌన్సిలర్లు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్ఫాజ్ అలీ విజయాన్ని పలువురు అభినందిస్తూ, ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు.

# తల్లాడ లయన్ క్లబ్ ఆధ్వర్యంలో బాలికలకు సైకిల్స్ వితరణ




విజేత తల్లాడ : తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు రెండు సైకిళ్ళు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ గుడిపల్లి నిత్య, గుడిపల్లి కేతన సిరి ఇద్దరికీ రెండు సైకిల్స్ గవర్నర్ రేపాల మదన్ మోహన్ స్పాన్సర్ చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ జాయింట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేద మహిళలకు సైకిల్ స్పాన్సర్ చేసిన మన ప్రియతమ గవర్నర్ మదన్మోహన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంతో మందికి ఇంకా సహాయం చేయాలని కోరుతున్నాను అన్నారు, డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, గుడిపల్లి బాలకృష్ణ మొదలగువారు పాల్గొన్నారు

# ఎనిగళ్ళ వారి ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి



విజేత, ములకలపల్లి : ములకలపల్లి మండల కేంద్రం పంచాయతీ ఆఫీస్ సెంటర్ కు చెందిన ఎనిగళ్ల అంజయ్య సుగుణ గార్ల మనవరాళ్ళు సాత్విక –ప్రణీత ల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులని ఆశీర్వదించిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు గాడి తిరుపతి రెడ్డి సురభి రాజేష్ అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్ సర్వేశ్వరరావు యువజన కాంగ్రెస్ నాయకులు నరి మేకల తదితరులు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కౌన్సిలర్ రాంబాబు

విజేత, సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలోని అంబెద్కర్ నగర్ 15 వ వార్డు లో గల ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ 4 వ వార్షికోత్సవం సందర్భంగా ఆ వార్డు కౌన్సిలర్ రాబాబు అమ్మవారిణిదర్సించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# 25 న పాపన్నపేటలో మెడిసిటీ హాస్పిటల్ హెల్త్ క్యాంప్

- సద్వినియోగం చేసుకోవాలి
- సర్పంచ్ పావణి నరేందర్ గౌడ్

విజేత,పాపన్నపేట : మండల కేంద్రమైన పాపన్నపేట లో మెడిసిటీ హాస్పిటల్ ఘనపూర్–మేడ్చల్ వారి ఆధ్వర్యంలో 25 న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పాపన్నపేట మార్కెట్ ప్రైమరీ స్కూల్ దగ్గర గ్రామసర్పంచ్ లింగంపేట పావని నరేందర్ గౌడ్, ఉపసర్పంచ్, వార్డు మెంబెర్స్, గ్రామస్థుల సహకారంతోసోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు,వరిబీజము,బీజకుట్టు,గడ్డలు,కనథులు, థైరాయిడ్ గడ్డలు, గర్భసంచికి సంబంధించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు, వెన్నుపూస ఆపరేషన్,ఊపిరితిత్తుల సమస్యలకు కూడా వైద్య చికిత్సలు నిర్వహిస్తామని, మందులు ఉచితంగా పంపిణీ చేయబడుతుందన్నారు. వైద్య శిభిరానికి వచ్చే వారు ఆధార్ కార్డ్, ఫోన్ నెంబర్ విధిగా తీసుకొనిరావాలని సూచించారు. హెల్త్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పావణి నరేందర్ గౌడ్, మెడిసిటీ హాస్పిటల్ ఘనపూర్–మేడ్చల్ నిర్వాహకులుకుమార స్వామి గౌడ్ లు విజ్ఞప్తి చేశారు.

# 50 క్వింటాల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**- ప్రధాన సూత్రధారిగా కాజా రామారావు, అలియాస్ గుణ.**

విజేత తల్లాడ: తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడు నెలల రేషన్ బియ్యం అడ్డుదారులు తొక్కుతుంది, వివరాల్లోకెళితే ఆంధ్ర రాష్ట్రానికి చెందిన కాజా రామారావు అలియాస్ గుణ తనదైన శైలిలో అక్రమ రేషన్ రవాణా సరఫరా చేస్తూ ఉన్నాడు. కల్లూరు మండల పరిధిలోని రేషన్ డీలర్ షాపు నుండి ఆంధ్ర రాష్ట్రానికి తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు తల్లాడ మండల పరిధిలోని నారాయబంజర గ్రామంలో అక్రమంగా రవాణా చేస్తున్న (AP39 TY 1851) వాహనంలో 100 బస్తాల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దందాను ఎంత అరికట్టిన అక్రమార్కుల మాత్రం గుట్టు చప్పుడు కాకుండా రేషన్ దందాను కొనసాగిస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి అక్రమార్కుల ఆగడాలను అరికట్టవలసినదిగా పేద ప్రజలు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.



# ధాన్యం కొనుగోళ్లు, రైతు సంక్షేమంపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం






విజేత , ఖమ్మం, మే 24 : ఖమ్మం కలెక్టరేట్ లో జరిగిన టెలి కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం. ప్రజా ప్రభుత్వ పాలనలో రైతులకు గంటల వ్యవధిలోనే ధాన్యం డబ్బుల చెల్లింపులు జరుగుతున్నాయి. మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే ఇటీవల మంత్రివర్గం ఆమోదం తెలిపిన సన్‌ఫ్లవర్ పంట కొనుగోళ్లకు తక్షణమే అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించిన డిప్యూటీ సీఎం. వాయు కాలుష్య నియంత్రణలో భాగంగా గ్రామాల్లో రైతులు పంట అవశేషాలను (వరి కొయ్యలను) కాల్చకుండా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత అవగాహన కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్, పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సుడా నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పువ్వాళ దుర్గాప్రసాద్ కి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబాకి హృదయపూర్వక అభినందనలు తెలిపినమంత్రి మల్లు భట్టి విక్రమార్క





విజేత , ఖమ్మం, మే 24 : నూతన చైర్మన్లు ఇద్దరూ తమ అనుభవంతో జిల్లా ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందిస్తూ ప్రాంతీయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సంస్థల బలోపేతానికి, వనరుల కొరత లేకుండా చూడటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఖమ్మం జిల్లా మంత్రులతో కలిసి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు.గత పదేళ్ల కష్టకాలంలో పార్టీ జెండాను భుజాన వేసుకుని నిలబడిన ప్రతి ఒక్క కార్యకర్తను, నాయకుడిని ఈ ప్రజా ప్రభుత్వం గుర్తుపెట్టుకొని తగిన గౌరవం కల్పిస్తుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఆనాడు కొందరు నేతలు పార్టీ వీడినా, కాంగ్రెస్‌ను గుండెల్లో పెట్టుకుని కాపాడిన కార్యకర్తల త్యాగాల వల్లే నేడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం సాధ్యమైందని, కార్యకర్తల కష్టాన్ని ఈ ప్రభుత్వం ఎన్నటికీ మరువదని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు.



విజేత

మెదక్

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

# జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

- జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగడానికి వీలులేదు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయండి.
- వాహనాల తనిఖీ, బీట్, పెట్రోల్లింగ్ విధుల నిర్వహణపై అధికారులకు కీలక సూచనలు.
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.





విజేత, సంగారెడ్డి ప్రతినిధి : బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల నిర్వహణను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పుల్కల్, ఎంఎన్ఆర్, కవలంపేట్, ఇంద్రకరణ్, కొండాపూర్, మునిపల్లి చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. విధుల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలు నిర్వహించే సమయంలో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించి, లైట్ బ్యాటన్‌లను వినియోగించాలని సిబ్బందికి ఆదేశించారు.అదేవిధంగా ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా తప్పుడు వార్తలను ప్రచారం చేసినా, సోషల్ మీడియాలో అసత్య సందేశాలను ఫార్వర్డ్ చేసినా అలాంటి సంఘ విద్రోహ శక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్ - సీజన్ 2 విజేతలకు బహుమతి అందజేసిన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

విజేత, సంగారెడ్డి ప్రతినిధి

★ **ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టుకు రూ.1 లక్ష బహుమతి అందజేసిన నిర్మలా జగ్గారెడ్డి**

సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా కొనసాగిన “జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్–సీజన్ 2” ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది.

ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టు విజేతగా నిలిచి రూ.1 లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకోగా, రన్నరప్‌గా నిలిచిన నిరంజన్–11 పటాన్‌చెరు జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు.

అదేవిధంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విభాగాల్లో ప్రత్యేక నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ పర్యవేక్షణలో, నిర్వాహకులు సర్ఫరాజ్, అజర్, ఫహీం, యబా, ఇమ్రాన్ సమన్వయంతో పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

★ **“క్రీడలు యువతకు క్రమశిక్షణ నేర్పిస్తాయి”**

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు–ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, సమయపాలన






వంటి విలువలు క్రీడల ద్వారా అలవడతాయని ఆమె అన్నారు.

★ **ఇండోర్ స్టేడియానికి రూ.10 కోట్లు**

సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి జగ్గారెడ్డి సహకారంతో రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు నిర్మల జగ్గారెడ్డి వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ హఫీజ్ షేక్ షఫీ, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామయ్య తలంబ్రాలు అందుకున్న దేవదాసు నీరజ దంపతులు

- రామయ్య కళ్యానానికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత వీరిది
- పద్మశాలి సంఘం అధ్యక్షులు బొలిబోత్తుల దేవదాసు సేవలు అమోఘం

విజేత గజ్వేల్ : భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను, కల్యాణ శేష వస్త్రాలను ఆదివారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు బొలిబోత్తుల దేవదాసు నీరజ దంపతులకు అందజేసి తలంబ్రాల విశిష్టత, వాటి పవిత్రత తెలియజేసి ఆశీర్వదించారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల రామయ్య కళ్యానానికి ఈ దంపతులిద్దరు గోటితో వడ్లు ఓలిచి అందించి రామభక్తిని చాటుకున్నారన్నారని తెలిపారు. వీరిభక్తి అమోఘం అని కొనియాడి ముత్యాల తలంబ్రాలు అందించామన్నారు. పద్మశాలి సంఘానికి చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు.ధార్మిక కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించడంలో ముందుండే మహావ్యక్తి అని వారి సేవలను కొనియాడారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు బోలిబోత్తుల దేవదాసు మాట్లాడుతూ భద్రాచల రామయ్య తలంబ్రాలు సాక్షాత్తు మా



ఇంటికి రావడం మా అదృష్టం అన్నారు. రామకోటి రామరాజు ఆధ్యాత్మిక సేవలు అమోఘం అన్నారు.

# లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని హరీష్ రావుకు వినతి పత్రం అందజేత

**సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి**

**లబ్ధిదారుల సమస్యలను పరిష్కరిస్తానన్న హరీష్ రావు**



విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావుకు వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్‌రావు సహకారంతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్ కమిటీ సభ్యులు ఆదివారం హరీష్ రావును కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల సమస్యలపై సంబంధిత అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మారుతున్నా లబ్ధిదారుల సమస్యలు మాత్రం అక్కడే వేలాడుతున్నాయని, కనీసం తమ సమస్యలను అధికారులకు విన్నవించుకుందామని కార్యాలయాలకు వెళితే అక్కడి సిబ్బంది లబ్ధిదారులను కనీసం మనుషుల లాగా కూడా చూడడం లేదని అధికారులపై మండిపడ్డారు. నివసించే ఇండ్ల మధ్యే స్మశాన వాటిక ఉండటం చుట్టూ చెత్త చెదారం పేరుకుపోవడంతో లబ్ధిదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇంకా పూర్తిగా లబ్ధిదారులందరికీ అందజేయలేదు. అలాగే లబ్ధిదారులందరికీ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాల్సి ఉంది. నివాసాల మధ్య విద్యుత్ స్తంభాలు ఉన్నప్పటికీ వాటికి వీధిలైట్లు లేవు.రహదారి పొడవునా బట్టర్‌ఫ్లై లైట్లు అమర్చాల్సిన అవసరం ఉంది.ఈ రకమైన అనేక సమస్యలతో లబ్ధిదారులు నిత్యం సతమతమవుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావుకి వివరించారు. ప్రజాప్రతినిధిగా, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా హరీష్ రావు చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరడం జరిగిందన్నారు. మాతోపాటు మాజీ మంత్రి హరీష్ రావు కి లబ్ధిదారుల సమస్యల గురించి విన్నవించిన సీనియర్ నాయకులు నర్సింగరావు కి కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ కమిటి అధ్యక్షులు దయాకర్ కమిటి సభ్యులు బిక్షపతి,శివ,రాజు,తాళ్ల నాగరాజు పాల్గొన్నారు.

# ఉదార స్వభావం కలిగిన వ్యక్తి అమరేందర్ రెడ్డి

- ఈ రోజుల్లో కోట్ల విలువైన భూమిని దానం చేయడం
- ఇలాంటివారు కోట్ల మందిలో ఒకరు
- బిఆర్ఎస్ నాయకులు శివరాజు పాటిల్



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : ఈ రోజుల్లో కోట్ల విలువైన ఆస్తి రూపాయి ఆశించకుండా సమాజం కోసం చేయాలంటే ఎంతటి ఉదార స్వభావం ఉండాలి అని శివరాజ్ పాటిల్ కొనియాడారు. ఎంతటి ధన గుణం ఉన్న మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి గారినీ అభినందించి సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ ఈ కాలంలో ఇంతటి విలువైన కోట్ల భూమిని దానం చేయడం ఇలాంటివారు ఉండడం కోట్లమందిలో ఒకరు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చంద్రమోహన్ గౌడ్ రామ్ శెట్టి ఆత్మకూరు గ్రామ నాయకులు కల్పవూరి ప్రభు గంధ వీరన్న ఇందూరి రమేష్ గురు రాజ్ స్వామి కొండాపురం రమేష్ బొంగులూరి రాజు మెట్టు ప్రభు కుమ్మరి బసంతి గుండ్ల శివకుమార్ ఇందూరి రాజు తదితరులు పాల్గొన్నారు

విజేత
నల్గొండ
నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

# పదిహేను ఏళ్ల స్నేహం

## - పూర్వ విద్యార్థుల సమ్మేళనం!

- అక్షరాల గూటిలో... ఆత్మీయ కలయిక
- కాలం మారింది.. వయసు పెరిగింది.. కానీ 'స్నేహం' మాత్రం అక్కడే ఆగింది!



విజేత, మోటకొండూరు : కాలచక్రం వేగంగా తిరుగుతోంది నిన్నటి తరం నేటి తరానికి బాధ్యతలు అప్పగించి వెనుక వరుసకు చేరుకుంటున్న తరుణంలో.. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం పాత మిత్రులను గుండెకు హత్తుకోవడం మనిషికి అమితమైన మానసిక శక్తిని ఇస్తుంది.. సరిగ్గా 15 ఏళ్ల క్రితం విడిపోయిన స్నేహాలు మాత్రం మళ్లీ ఒకే చోట కలిశాయి. మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం మానస విద్యా మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 2010–11 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అత్యంత కోలాహలంగా, భావోద్వేగాల మధ్య జరిగింది. మొదటగా బ్యాచ్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన మిత్రులు కంది శశిధర్ రెడ్డి, రావుల నాగరాజు ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం నాటి ఉపాధ్యాయులు విద్యార్థులంత కలిసి జ్యోతి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు.15 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత క్లాస్‌మేట్స్ అందరూ ఒకే వేదికపైకి రావడంతో స్కూల్ రోజులు మళ్లీ కళ్లముందు కదలాడాయి.ఈ సమ్మేళనంలో విశేషం ఏమిటంటే.. ఎవరి జీవితాల్లో వాళ్లు ఉద్యోగాలు, వ్యాపారాలు, పెళ్లిళ్లతో బిజీగా ఉండి, సమాజంలో రకరకాల హోదాల్లో ఉన్నప్పటికీ.. ఇక్కడ మాత్రం అవన్నీ పక్కన పెట్టేశారు. మళ్లీ పాత రోజుల్లోకి వెళ్లిపోయి ఒకరినొకరు పేరు పేరునా పిలుచుకుంటూ.. ఆనాటి అల్లరి పనులు, క్లాస్ లీడర్ల గొడవలు, బెంచ్ వెనుక దాక్కుని తిన్న లంచ్ బాక్సుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకుంటూ, ఈ స్నేహం జీవితాంతం ఇలాగే కొనసాగాలని మిత్రులందరూ ఒకరికొకరు హత్తుకుని ప్రతిన బూనారు. గత జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ, ఏరా, ఒరేయ్ అనే పిలుపులతో మళ్ళీ చిన్న పిల్లలు గా మారిపోయి, జ్ఞాపకాల గుర్తుల కోసం సెల్ఫీలు దిగుతూ రోజంతా ఎంతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిమ్మ శేఖర్ రెడ్డి, సినియర్ ఉపాధ్యాయులు సామ భూపాల్ రెడ్డి,బిఎంఆర్ఎస్ అధినేత బొప్పిడి మల్లారెడ్డి,కరస్పాండ్ రాఘవేందర్ రెడ్డి ,ఎండీ మధార్, వెంకటేశం, సంతోష్,ఆనంద్,లత,నిర్మల,పూర్వ విద్యార్థులు రమేష్ రెడ్డి,లింగస్వామి,నాగరాజు, సతీష్, ఫయాజ్, సాయి, భగవాన్ రెడ్డి, నవీన్, పవన్,మదు, శశి, శ్రీకాంత్, లత, కల్యాణి, శ్రీలత, సోని, అఖిల, సౌజన్య, మౌనిక, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



విజేత, వలిగొండ : తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని రెడ్డి సంఘం వలిగొండ మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి ప్రధాన కార్యదర్శి జక్క సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో రెడ్డి సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాలకు కార్పొరేషన్ లు ఉన్నట్లే రెడ్డి కులస్తులకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. మండలంలో రెడ్డి సంఘం సభ్యులు తమ గ్రామాల్లో సభ్యత్వాలను త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి, పనుమటి మమత, పాశం సత్తిరెడ్డి, జక్క జంగారెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, మెట్టు కొండల్ రెడ్డి, పైళ్ళ మల్లారెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, భీమిడి వెంకటరెడ్డి, అనంతరెడ్డి, వాకిటి సంజీవరెడ్డి, కళ్లెం జంగారెడ్డి వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## బ్రహ్మపురి కాలనీ అధ్యక్షుడిగా
# మాధ శంకర్ గౌడ్ ఎన్నిక



విజేత, వలిగొండ : మల్లాపూర్ డివిజన్ పరిధి లోని బ్రహ్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో పులి గుర్తు అభ్యర్థి మాద శంకర్ గౌడ్ కు 145 ఓట్లు వచ్చాయి. తన సమీప ప్రత్యర్థి చారికి 104 వచ్చాయి,41 ఓట్ల మెజారిటీతో చారి పై మాద శంకర్ గౌడ్ గెలుపొందారు. ఈ సందర్భంగా మాద శంకర్ గౌడ్ మాట్లాడుతూ.... బ్రహ్మపురి కాలనీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన కాలనీవాసులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ భవన్ లో రక్త దాన శిబిరం



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెడ్ క్రాస్ వారి సహకారంతో నిర్వహించిన ఈ రక్త దాన శిబిరంలో పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, అర్బన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ లో పీసీసీ అధ్యక్షుల జన్మదిన వేడుకలు




విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని మార్కెట్ యార్డ్ లో పీసీసీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గుమస్తా సంఘం సెక్రటరీ గట్ల శ్రీనివాస్, హమాలీ సంఘం అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, శివ కుమార్, దదువాయి, కార్మికులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా
## ధాన్యం కొనుగోళ్ళు జరగడం అభినందనీయం

- 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి
- వీడియో కాన్ఫరెన్స్ లో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





విజేత, యాదాద్రి భువనగిరి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరి ధాన్యం సేకరణ, జొన్న, మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్ష జరిపారు. వేసవి తీవ్రత, హమాలీల కొరత వంటి అనేక ప్రతీకూల పరిస్థితులు ఎదురైనప్పటికీ, లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు జరపడం అభినందనీయం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నా రు. యాసంగి – 2026 సీజన్ కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరపాల్సి ఉండగా, ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ళు పూర్తయ్యాయని వివరించారు. జిల్లాలలో కూడా ధాన్యం సేకరణను వేగవంతం చేసి, ఈ నెలాఖరు నాటికి అన్ని చోట్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. గడిచిన మూడు సీజన్ ల నుండి స్వతంత్ర భారత దేశంలోనే ప్రభుత్వ పరంగా రైతుల నుండి అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ అగ్రభాగాన నిలుస్తోందని గుర్తు చేశారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో యాసంగిలో 8575 కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి పెద్ద ఎత్తున ధాన్యం సేకరిస్తున్నామని వివరించారు. సేకరించిన వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి రైతుల ఖాతాలలో రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు జమ చేశామని అన్నారు.ధాన్యం సేకరణ తుది దశకు చేరిన దృష్ట్యా, ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ రైతుల నుండి మిగిలిన ధాన్యం నిల్వలను సైతం వేగంగా కొనుగోళ్ళు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ఒకవేళ వర్షాలకు ధాన్యం తడిసినా, దానిని ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలించేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఈ మేరకు రైతులకు భరోసా కల్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే, నేరుగా తమ దృష్టికి తేవాలని అన్నారు. తాలు, తరుగు పేరిట ఎక్కడైనా మిల్లర్లు, ట్రేడర్లు రైతులకు నష్టం చేకూర్చేలా వ్యవహరిస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. మరో వారం రోజుల పాటు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పంట కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు.మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, వరి పంట కోసిన అనంతరం కొంతమంది రైతులు వరి కోయ్యలకు నిప్పు పెడుతున్నారని, ఇది పర్యావరణానికి హాని కలిగించడంతో పాటు భూసారం దెబ్బతింటుందని, ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఏర్పడుతోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వరి కోయ్యలకు నిప్పు పెట్టకుండా రైతులకు గ్రామగ్రామాన విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, చిత్రారామచంద్రన్, దివ్య దేవరాజన్ తదితరులు ఈ నెల 25 నుంచి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించే మహిళా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రోజువారీగా చేపట్టాల్సి ఉన్న కార్యక్రమాలను తెలియజేస్తూ, మహిళా సంక్షేమ వారోత్సవాలను నిర్వహించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

విజేత ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్

# వరి కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

- తరుగు పేరిట కోతలు విధిస్తే చర్యలు..!
- మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి..!





విజేత, మామడ : వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం పలువురు మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాల వారీగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను సమీక్షించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట స్థానిక హమాలీలను నియమించుకోవాలని, రవాణా సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్లు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. తాలు, తరుగు పేరిట రైతుల ధాన్యంలో కోతలు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించే మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. 'మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి' నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ భవేశ్ మిశ్రా అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మరింత వేగం పెంచాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా కొనుగోళ్లు పూర్తి చేసి, రోజువారీ లక్ష్యాలను సాధించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని, ప్రతిరోజూ కార్యక్రమాలను మహిళలు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి , మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, హార్టికల్చర్ అధికారి రమణ పాల్గొన్నారు.

# వీఓఏల నిరవధిక సమ్మె



విజేత మామడ : తెలంగాణ ఐ కె పి వీఓఏ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మండల వీఓఏలు (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) తమ పలు డిమాండ్ల సాధనకు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మె ఈ నెల 18 నుంచి కొనసాగుతోంది. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ, సెర్ప్ వీఓఏలు నిరవధిక సమ్మె చేపట్టారు.ప్రధాన డిమాండ్లు:వీఓఏలకు కనీస వేతనం నెలకు ఇరవైవేలు చెల్లించాలి.వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీని వర్తింపజేయాలి.రూ. పది లక్షల ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి.

# ఆరోగ్యమే మహాభాగ్యం

## పరిశుభ్రతే వ్యాధుల నివారణకు ప్రథమ మార్గం..!





విజేత మామడ : త్రాగునీరు స్వచ్ఛంగా ఉండటం మన ఆరోగ్యానికి ఎంతోముఖ్యం కలుషితమైన నీటిని తాగడం వలన వాంతులు,విరేచనాలు, టైఫాయిడ్ వంటి రోగాలు వ్యాపిస్తాయి.ఇక వర్షాకాలం వచ్చిందంటే వైరస్,బాక్టీరియా కారకాలు వృద్ధి చెంది ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడటం జరుగుతుంది.ఈ విషయాల్ని దృష్టిలో ఉంచుకుని మండలంలోని రాయదారి గ్రామ సర్పంచ్ బంక తిరుపతి,వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారం తో గ్రామానికి త్రాగునీరందించే వాటర్ ట్యాంకు లోపలి భాగం పూర్తిగా శుభ్రంచేసి క్లోరినేషన్ చేసి అదేవిధంగా చెడిపోయిన వాటర్ ట్యాంకు అవుట్ లెట్ వాల్ ను బాగుచేయడం జరిగింది. బంక తిరుపతి మీడియాతో మాట్లాడుతూ.. మన ఇల్లు, పరిసరాలు మరియు ఊరిని శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన జీవనం సాధ్యమవుతుంది. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నానుడి ప్రకారం, పరిశుభ్రతే వ్యాధుల నివారణకు ప్రథమ మార్గం అని వివరించారు.

# నిర్మల్ జిల్లాలో వేగంగా సాగుతున్న ధాన్యం కొనుగోళ్లు



విజేత లక్ష్మణ్ చందా : నిర్మల్ జిల్లాలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు వేగంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఈనెల 26న వర్షాలు పడే అవకాశం ఉందని ప్రభుత్వ లారీలతో పాటు ఇతర రవాణా సౌకర్యాలను వినియోగించి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం నిల్వ కోసం ప్రభుత్వ, ప్రైవేటు గోదాములు, రైస్ మిల్లులు, రైతు వేదికలతో పాటు అవసరమైన చోట ప్రైవేటు ఫంక్షన్ హాల్స్ ను కూడా వినియోగిస్తున్నట్లు వివరించారు.

# అక్రమ పశువుల రవాణాకు అడ్డుకట్ట

## - మక్తల్ సీఐ రామ్ లాల్

విజేత లక్ష్మణ్ చందా : నిర్మల్ జిల్లాలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు వేగంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఈనెల 26న వర్షాలు పడే అవకాశం ఉందని ప్రభుత్వ లారీలతో పాటు ఇతర రవాణా సౌకర్యాలను వినియోగించి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం నిల్వ కోసం ప్రభుత్వ, ప్రైవేటు గోదాములు, రైస్ మిల్లులు, రైతు వేదికలతో పాటు అవసరమైన చోట ప్రైవేటు ఫంక్షన్ హాల్స్ ను కూడా వినియోగిస్తున్నట్లు వివరించారు.



# 2002 ఓటరు జాబితా ఆధారంగా SIR-2026 సర్వే మ్యాపింగ్



విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని బలన్‌పూర్ గ్రామంలో SIR–2026 ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే మ్యాపింగ్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. 2002 సంవత్సరం ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని పీఎస్ నెంబర్ 186 పరిధిలో ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలను సేకరించారు. బీఎల్ఓ భాగ్యరేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబ సభ్యుల వివరాలు, నివాస సమాచారం, ఓటరు అర్హత వివరాలను నమోదు చేసి బీఎల్ఓ యాప్‌లో అప్‌లోడ్ చేశారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఎవరూ మిగలకుండా వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. భవిష్యత్ ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు చర్యగా ఈ మ్యాపింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు సరైన వివరాలు అందించి సర్వేకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు తప్పిపోవడం, చిరునామా మార్పులు, కుటుంబ సభ్యుల వివరాలలో లోపాలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, గేడం పార్వతి, ప్రగతి, ఆనంద్ రావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొని సర్వే పనులను పర్యవేక్షించారు. గ్రామ ప్రజలు కూడా అధికారులకు సహకరించి వివరాలు అందించారు.

విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

# బీసీ నాయకుల మీద విషం చిమ్ముచున్న అగ్రకులాలు

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బీసీ నాయకులు, ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మీద లేని పోనీ కల్పితాలను సృష్టించి అసత్య ప్రచారం చేసిన బిగ్ టీవీ అధినేత విజయ్ రెడ్డి బీసీ నాయకుల మీద విషం కక్కుతున్నా రని బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్ మేరు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొట్టూర్ చంద్రకాంత్ మేరు ఒక ప్రకటనలో అన్నారు. బీసీ నాయకులు ఎదిగితే అగ్రకులాల తమ ఉనికి కోల్పో తామనే ఆలోచనలతో అదే పనిగా తమ ఛానల్ లో ప్రచారం చేశారన్నారు. బీసీ ఏజండా తో ముందుకు పోతున్నా మహేష్ కుమార్ గౌడ్ ని నిలువరించే పనిలో భాగంగానే ఈ విష ప్రచారం అందరికి అందుబాటులో ఉండే, అందునా బీసీలకు వెన్ను దన్నుగా ఉండే నాయకుడిని అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. వెంటనే బిగ్ టీవీ తమ అసత్య ఆరోపణలను ఉప సంహరించు కోవాలని అయన డిమాండ్ చేశారు.

# పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని కంటేశ్వర్ లోని పట్టణ గౌడ సంఘం, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం-1 లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ రాబోయే రోజుల్లో ఆయురారోగ్యాలతో ఉంటూ మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రవీణ్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, డాలర్ శ్రీనివాస్ గౌడ్, నేరోళ్ల శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, అశోక్ గౌడ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చేపూర్ శివారులో ఫాం హౌజ్ పై చీతా ఫోర్స్ దాడి

## - ముగ్గురు పేకాట రాయుళ్ల అరెస్ట్



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఆర్మూర్ పట్టణ శివారు లోని చేపూర్ గ్రామం లో ఓ ఫాం హౌజ్ పై చీతాఫోర్స్ దాడి చేసింది. జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు ఆర్మూర్ పరిధిలో ఒక పెద్ద పేకాట స్థావరాన్ని బట్టబయలు చేశారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చేపూర్ శివార్లలో గల సాయన్న ఫామ్ హౌస్ లో పెద్ద ఎత్తున పేకాట సాగుతున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. ఈ సమాచారంతో సిసిఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ప్రత్యక్ష పర్యవేక్షణలో చీతా ఫోర్స్ సిబ్బంది అత్యంత వ్యూహాత్మకంగా, అకస్మాత్తుగా (మెరుపు దాడి) సాయన్న ఫామ్ హౌస్‌ను చుట్టుముట్టారు. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించిన జూదరులను సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మెరుపు దాడిలో పోలీసులు ముగ్గురు (3) పేకాట రాయుళ్లను సంఘటనా స్థలంలోనే అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 18,300 నగదు, జూదం ఆడటానికి వచ్చిన వారు ఉపయోగించిన 2 క్రేటా (క్రెటా) కార్లు, కమ్యూనికేషన్ కోసం వాడిన 3 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల నిమిత్తం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) కు అప్పగించారు. ఆర్మూర్ పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలులో అగ్రగామిగా నిజామాబాద్ జిల్లా

## జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన మంత్రులు, సీ.ఎస్

## రికార్డు స్థాయిలో 6.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## 96 శాతం మేరకు పూర్తయిన ధాన్యం కొనుగోళ్లు








విజేత, నిజామాబాద్ ప్రతినిధి : వరి ధాన్యం కొనుగోలులో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలువడం పట్ల మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరి ధాన్యం సేకరణ, జొన్న, మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్ష జరిపారు. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే 96శాతం మేర 6.62 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ పూర్తి చేయడం పట్ల కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు సంబంధిత అధికారులను అభినందించారు. వేసవి తీవ్రత, హమాలీల కొరత వంటి అనేక ప్రతీకూల పరిస్థితులు ఎదురైనప్పటికీ, లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు జరపడం అభినందనీయం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. యాసంగి – 2026 సీజన్ కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరపాల్సి ఉండగా, ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ళు పూర్తయ్యాయని వివరించారు. ఇందులో ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే సుమారు 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని గణాంకాలు వెల్లడించారు. ఇతర జిల్లాలలో కూడా ధాన్యం సేకరణను వేగవంతం చేసి, ఈ నెలాఖరు నాటికి అన్ని చోట్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. గడిచిన మూడు సీజన్ ల నుండి స్వతంత్ర భారత దేశంలోనే ప్రభుత్వ పరంగా రైతుల నుండి అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ అగ్రభాగాన నిలుస్తోందని గుర్తు చేశారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో యాసంగిలో 8575 కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి పెద్ద ఎత్తున ధాన్యం సేకరిస్తున్నామని వివరించారు. సేకరించిన వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి రైతుల ఖాతాలలో రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు జమ చేశామని అన్నారు. ధాన్యం సేకరణ తుది దశకు చేరిన దృష్ట్యా, ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ రైతుల నుండి మిగిలిన ధాన్యం నిల్వలను సైతం వేగంగా కొనుగోళ్ళు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ఒకవేళ వర్షాలకు ధాన్యం తడిసినా, దానిని ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలించేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఈ మేరకు రైతులకు భరోసా కల్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే, నేరుగా తమ దృష్టికి తేవాలని అన్నారు. తాలు, తరుగు పేరిట ఎక్కడైనా మిల్లర్లు, ట్రేడర్లు రైతులకు నష్టం చేకూర్చేలా వ్యవహరిస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. మరో వారం రోజుల పాటు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పంట కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, వరి పంట కోసిన అనంతరం కొంతమంది రైతులు వరి కోయ్యలకు నిప్పు పెడుతున్నారని, ఇది పర్యావరణానికి హాని కలిగించడంతో పాటు భూసారం దెబ్బతింటుందని, ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఏర్పడుతోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వరి కోయ్యలకు నిప్పు పెట్టకుండా రైతులకు గ్రామగ్రామాన విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, చిత్రారామచంద్రన్, దివ్య దేవరాజన్ తదితరులు ఈ నెల 25 నుంచి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించే మహిళా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రోజువారీగా చేపట్టాల్సి ఉన్న కార్యక్రమాలను తెలియజేస్తూ, మహిళా సంక్షేమ వారోత్సవాలను నిర్దేశిత షెడ్యూల్ మేరకు నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరాస్వామి, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగుబాయి, డీడబ్ల్యూఓ పద్మ, సీ.పీ.ఓ రతన్, ఎ.పీ.డీ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా తమ ట్రస్టు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## - ప్రతిభా పురస్కార కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పేద విద్యార్థులకు తమ ట్రస్టు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని లక్ష్మీ కళ్యాణ మండపంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైశ్యులు అంటే లక్ష్మీ పుత్రులే కాదని సరస్వతీ పుత్రులు కూడా ఉంటారని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు మరిన్ని విజయాలు సాధించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. ధన్ పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇప్పటికే అనేకమంది పేద విద్యార్థులకు విద్యను అందజేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఇంటర్లో ఉత్తమ మార్కులు సాధించిన వారికి కూడా భవిష్యత్తులో తన సహకారం ఉంటుందన్నారు. ఇలాంటి ప్రోత్సాహకాల వల్ల విద్యార్థులు మరింత ఉత్తమంగా రాణించే అవకాశం ఉంటుందన్నారు. జీవితంలో ఏదైనా దోచుకునే అవకాశం ఉంటుంది కానీ.. విద్యను ఎవరూ దోచుకోలేరన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు పోల విఠల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ నర్సాపురం లక్ష్యంగా “ఆపరేషన్ క్లీన్ స్వీప్”..

- పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత
- ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్
- సమిష్టి భాగస్వామ్యంతో సమస్యలేని పట్టణంగా నర్సాపురం రూపుదిద్దుకుం-టుంది
- జాయింట్ కలెక్టర్ మరియు నరసాపురం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి





విజేత, నరసాపురం : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన “ఆపరేషన్ క్లీన్ స్వీప్” కార్యక్రమంలో భాగంగా నర్సాపురం పట్టణంలో శనివారం విస్తృత పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా పాల్గొని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. స్టీమర్ రోడ్డులో నిర్వహించిన ప్రత్యేక శుభ్రత కార్యక్రమంలో వీరిరువురు స్వయంగా చీపురు పట్టి రోడ్లను శుభ్రపరిచారు. చెత్త తొలగింపు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశుధ్య కార్మికులతో కలిసి పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ “ఆపరేషన్ క్లీన్ స్వీప్” కార్యక్రమానికి జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ నర్సాపురం పట్టణాన్ని స్వచ్ఛమైన, అందమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రజా ప్రతినిధులు లేదా అధికారులతో మాత్రమే సాధ్యంకాదని, ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి వద్ద చెత్తను సక్రమంగా వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు నరసాపురం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే 22 నుండి జూన్ 20, 2026 వరకు నాలుగు వారాల పాటు “ఆపరేషన్ క్లీన్ స్వీప్” పేరుతో ముమ్మర పారిశుధ్య డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి వారంలో రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త తొలగింపు, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. రెండవ వారంలో ప్రధాన, ఉప డ్రైన్లలో పూడికతీత పనులు, ఇరుకు సందుల్లో శుభ్రత కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మూడవ వారంలో నివాస మరియు వాణిజ్య సముదాయాలలో 100 శాతం తడి–పొడి చెత్త వర్గీకరణపై అవగాహన కల్పించడంతో పాటు బల్క్ వేస్ట్ ఉత్పత్తిదారులచే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల అమలుపై చర్యలు తీసుకుంటామని వివరించారు. నాలుగో వారంలో అన్ని పబ్లిక్ మరియు కమ్యూనిటీ మరుగుదొడ్ల సంపూర్ణ శానిటైజేషన్, చెత్త వేయబడే సమస్యాత్మక ప్రాంతాల నిర్మూలన, ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రాబోయే 45 రోజులలో నర్సాపురం పట్టణాన్ని సమస్యలేని, పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వెంద్ర కాలువలో ప్రమాదానికి గురి అయిన కారుపై విచారణ



విజేత, పాలకోడేరు : పాల కోడేరు మండలం వెంద్ర గ్రామం సమీపంలో గురువారం రాత్రి కాలువలోకి దూసుకు వెళ్లిన కారుపై విచారణ జరుగుతున్నట్లు భీమవరం సబ్ డివిజనల్ ఆఫీసర్ రఘువీర్ తెలిపారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో శనివారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలువలోనికి దూసుకు వెళ్లిన కారుపై ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదు నమోదు కాలేదని, కారు యజమాని క్రేన్ సహాయంతో బయటకు తీసి ఒక ప్రైవేటు వాహనంలో విజయవాడ తరలించినట్లు తెలిసిందని డీఎస్పీ తెలిపారు. దీని వివరాలను లోతుగా అధ్యయనం చేస్తున్నట్లు, అనుమానం వస్తే కేసు నమోదు చేస్తామని ఇది ఒక హోంగార్డు కు చెందిన కారుగా అనుమానిస్తున్నట్లు ఆయన తెలిపారు. మరింత సమాచారాన్ని త్వరలోనే తెలియజేస్తామని వెల్లడించారు .ఈ సమావేశంలో రూరల్ సీఐ శ్రీనివాస రావు భీమవరం వన్ టౌన్ సిఐ ఏ రమేష్ పాల్గొన్నారు.

## విధినిర్వహణలో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుల్ రెడ్డెయ్య అస్వస్థకు గురై మృతి



విజేత, రామసముద్రం : చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రెడ్డయ్య వయస్సు 35ఆదివారం అస్వస్థకు గురి కాగా, హుటాహుటిన సహచర సిబ్బంది చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్యులు చికిత్స అందిస్తూ మృతి చెందారు,నన్ను వదిలి వెళ్లొద్దు మామా అంటూ కానిస్టేబుల్ భార్య రోదన ఆసుపత్రి వద్ద భర్త మృతదేహాన్ని చూసి ఆయన భార్య అశ్విని గుండెలవిసేలా రోదించారు. నన్ను వదిలి వెళ్లొద్దు అంటూ భర్త భౌతికకాయాన్ని హత్తుకుని ఆమె విలపించిన తీరు అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలిస్తుండగా కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపించారు. తోటి కానిస్టేబుల్ అకాల మరణంతో ఎక్సైజ్ శాఖలోనూ విషాద ఛాయలు అలముకున్నాయి.

## మహానాడును విజయవంతం చేద్దాం - పొత్తూరి బాపిరాజు



విజేత, భీమవరం : భీమవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ 8 వ క్లస్టర్ నాయకుల సమావేశం క్లస్టర్ కన్వీనర్ పొత్తూరి బాపిరాజు స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ మే 27,28 తేదీలలో హైబ్రిడ్ వర్చ్యువల్ మహానాడు సమావేశాలలో భాగంగా భీమవరం పట్టణ 8 వ క్లస్టర్లోని 34,35,36,37,38,39 వార్డులకు సంబంధించి స్థానిక పట్టణ శ్రీరాంపురం హన్సి ఫంక్షన్ హాల్ యందు ఉదయం 9 గంటల నుండి రెండు రోజులు వర్చ్యువల్ సమావేశాలు నిర్వహించనున్నామని క్లస్టర్లోని 6 వార్డుల కమిటీల నాయకులు యూనిట్, బూత్ కన్వీనర్లు, కో–కన్వీనర్లు, కుటుంబ సాధికార సభ్యులు, తెలుగు మహిళలు ,అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహానాడు సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. భీమవరం పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మద్దుల రాము చెల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధిష్టానం పిలుపుమేరకు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి ఆదేశాలతో భీమవరం పట్టణంలోని 6 క్లస్టర్ల సమావేశాలు 6 ఫంక్షన్ హాల్ సందు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బలుసుమూడి 7 వ క్లస్టర్ సంబంధించి ప్రణమ్స్ ఫంక్షన్ హాల్, 8వ క్లస్టర్ హన్సి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామని ఈ మహానాడు సమావేశాలలో టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేసేలా జన సమీకరణకు వార్డు కమిటీల నాయకులు బాధ్యతలు తీసుకొని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో క్లస్టర్ కో–కన్వీనర్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ నాయకులు తుమ్మిడి సుబ్బారావు, అనపర్తి కృష్ణ ప్రసాద్, గంట మావుళ్ళు,కొరిపల్లి శ్రీనివాసరావు, చోడిశెట్టి నారాయణస్వామి, చించినాడ శ్రీనివాస్, నక్క సూర్యచంద్ర, ములుగుర్తి శ్రీనివాస్, ములుగుర్తి శివాని, చిలకలపల్లి వెంకటేశ్వరరావు, పివిటి, వజ్జీవర్తి గురుమూర్తి డివిఎస్ఎన్ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య రక్షా కవచం..
### ముఖ్యమంత్రి సహాయ నిధి : ప్రత్తిపాటి







విజేత చిలకలూరిపేట : పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే రక్షణ కవచంగా ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం నిలుస్తోందని, ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నింతరం పనిచేస్తోందని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఆదివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో యడ్లపాడు, నాదెండ్ల, రూరల్ మండలాలకు చెందిన 33 మంది లబ్దిదారులకు రూ. 21.10 లక్షల సీఎం.ఆర్.ఎఫ్ నగదు చెక్కుల్ని స్వయంగా అందచేశారు. అనంతరం వారినుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సంజీవని ప్రాజెక్టుతో, భవిష్యత్ లో ప్రజలెవరూ ఎలాంటి అనారోగ్య సమస్యలతో బాధపడే పరిస్థితులే ఉండవన్నారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ వైద్యసేవలు.. ప్రతి వ్యక్తికి మేలైన ఆరోగ్యం అందించేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో సాధారణ వైద్యుల స్థానంలో ఏఐ డాక్టర్లను చూస్తామని, మనకు వచ్చే రోగాలు, వ్యాధులను ముందే పసిగట్టి, మన శరీర తత్వానికి అనుగుణంగా వైద్యం చేసే విధానం అందుబాటులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, ప్రధాన టీడీపీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక శ్రీవారి సేవలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



విజేత పోలవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర క్రీడా అభివృద్ధికి కృషిచేస్తోందని తెలియజేశారు.ప్రజలందరూసుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కళాకారునికి చేయూతనిచ్చిన శ్రీ మహతి సాంస్కృతిక కళాసేవ సంస్థ



విజేత, ఇచ్ఛాపురం రూరల్ : శ్రీకాకుళం జిల్లా, ఇచ్చాపురం మండలం కేశుపురం గ్రామానికి చెందిన ప్రముఖ సంగీత హార్మోనియం కళాకారులు లక్కోజి గణపతి ఆచారి గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు ఎడమ కాళ్ళ తుంటి ఎముక విరిగి నడవలేని స్థితిలో ఉన్నాడు. సోమవారం మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లాల్సి ఉండగా, విషయం తెలుసుకొని అత్యవసరంగా భావించి శ్రీ మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ సభ్యులు కళాకారుడికి 6 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. సంస్థ అధ్యక్షులు రంగాల జానకిరామ్ రెడ్డి, వ్యవస్థాపక కార్యదర్శి తిప్పన ధనుంజయ రెడ్డి, ప్రచార కార్యదర్శి చలపరాయి వినోద్ కుమార్, కోశాధికారి కొప్పల హేమంత్, సలహాదారులు బోర రామారావు, దూట్ల వెంకటేశం, పిట్ట కేశవ రావు, ఉమా మహేష్ ఆచారి, కారింగి తులసయ్య, సాడి హేమసుందర్, గుప్పి కుమార స్వామి, మార్పు నారాయణ రావు తదితరులు కలిసి ఈ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా 'ముఖ్యమంత్రి సహాయ నిధి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



విజేత, నిమ్మాడ : ఆపదలో న్న వారికి అండగా 'ముఖ్యమంత్రి సహాయ నిధి వరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు, నిమ్మాడ క్యాంప్ కార్యాలయలో ఆదివారం సంతబొమ్మాళి మండలంకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు, మనుకు అప్పయ్య – రూ. 45,834, తులు భాస్కరరావు – రూ. 28,185,బేత మహాలక్ష్మి – రూ. 38,795, కొండాల అప్పారావు – రూ. 30,000 లబ్ధిదారులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ . సంతోషం వ్యక్తం చేసిన లబ్ధిదారులు పేదల ఆరోగ్యానికి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) అండగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, అలాగే ఈ నిధులు మంజూరయ్యేలా కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారికి ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల జీతాలు పెంచండి మంత్రివర్యా!



విజేత, టెక్కలి : టెక్కలి మేజర్ గ్రామపంచాయతీలో టెండర్ మరియు కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేయుచున్న 67 మంది పారిశుధ్య మరియు పారిశుధ్యేతర,(పబ్లిక్ హెల్త్ పనివారు, ఎలక్ట్రీషియన్లు & ఇతర పారిశుద్ధ్య పనివారులు) వర్కర్స్ జీతాలు గత ఆరు సంవత్సరాలుగా పెంచలేదని, ఈ సంవత్సరం నుంచైనా పెంచవలసిన దిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మరియు అనుబంధ శాఖా మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు కి వినతిపత్రం సమర్పించియున్నారు. అలాగే సిబ్బంది యొక్క ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (EPF) సమస్యను తీర్చమని కూడా కోరి యున్నారు. పై రెండు విషయాలపై గౌరవ మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారులతో మాట్లాడి టెక్కలి గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇస్తూ, జీతాలు పెంచేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# ఉద్దానం ప్రజల దాహార్తిపై ప్రభుత్వం నిర్లక్ష్యం




విజేత, పాతపట్నం : రాష్ట్రంలో ప్రజలు గుక్కెడు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా టీడీపీ కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండిపడ్డారు. ముఖ్యంగా ఉద్దానం ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన రక్షిత తాగునీటి పథకాలను ప్రస్తుత ప్రభుత్వం కావాలనే పక్కనబెట్టిందని ఆరోపించారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఉద్దానం ప్రాంత ప్రజలు కిడ్నీ వ్యాధులతో పడుతున్న ఇబ్బందులను గుర్తించి భారీ వ్యయంతో రక్షిత మంచినీటి పథకాన్ని అమలు చేశారన్నారు. ఆ పథకం వల్ల వేలాది కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీరు అందే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆ ప్రాజెక్టు నిర్వహణపై పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు.పాతపట్నం నియోజకవర్గం లోని పలు గ్రామాలకు ఉద్దానం తాగునీటిని విస్తరించే పనులు నిధుల కొరత పేరుతో నిలిచిపోయాయని ఆమె పేర్కొన్నారు. ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షలు లేకపోవడం, సంబంధిత శాఖల మధ్య సమన్వయం లోపించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య మరింత తీవ్రమైందన్నారు. ఇప్పటికే నిర్మించిన పైపులైన్ల నిర్వహణ కూడా సరిగా లేకపోవడంతో అనేక చోట్ల లీకేజీలు ఏర్పడి నీటి వృథా జరుగుతోందని ఆరోపించారు.వేసవి తీవ్రత పెరిగినా గ్రామాల్లో నీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఎలాంటి అత్యవసర చర్యలు చేపట్టలేదని రెడ్డి శాంతి విమర్శించారు. అనేక గ్రామాల ప్రజలు ఇప్పటికీ మైళ్ల దూరం వెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొనడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశంలో కూడా ప్రభుత్వం రాజకీయాలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన పథకాలను కూటమి ప్రభుత్వం కావాలనే అటకెక్కిస్తోందని ఆరోపించారు. జల్ జీవన్ మిషన్ పనులు నిలిచిపోవడం, కొత్త మంచినీటి పథకాలకు నిధులు విడుదల కాకపోవడం వల్ల రాష్ట్వ్యాప్తంగా నీటి సరఫరా వ్యవస్థ దెబ్బతింటోందన్నారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే రాజకీయ కారణాలతోనే ఉద్దానం తాగునీటి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని రెడ్డి శాంతి విమర్శించారు. కిడ్నీ బాధితులకు ఊరటనిచ్చే ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేయడం ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడటమేనని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండిపడ్డారు.

# పంట కాలువలను పరిరక్షించుకోవాలి

**- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**





విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా : పంటకాలువల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం పడమర విప్పర్రులో బక్లిస్ డ్రైన్ పూడిక తీత కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి వారు పంట కాలువలు, మురుగు బోదెలు తదితరాల ను ఆక్రమిస్తే నీటి పారుదల వ్యవస్థ నాశనమవు తుందన్నారు. వందల ఎకరాలు మునిగి పోయి రైతులు తీవ్రంగా నష్టపోతారని, తాత్కాలిక పరిహారం ఇవ్వటంకంటే సమస్య ను శాశ్వతంగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో ఉండాలని,పంట కాలువలవ్యవస్థ ను పరిరక్షిం చుకోవాలన్నారు.ఈ కాలువలను ఆక్రమిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. అక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ చివరి ప్రాంతంలో ఉన్న పడమర విప్పర్రు పంట కాల్వల అక్రమణల కారణంగా తరచు గా ముంపునకు గురవుతుంద ని అన్నారు. ఈ సమస్య పరిష్కారంలో భాగంగా రూ.40 లక్షల అంచనా వ్యయంతో 7కిలోమీటర్ల పొడవున బక్లిస్ డ్రైన్ లో పూడిక తొలగింపు పనులను ఈరోజు ప్రారంభించామన్నారు. అత్యంత వేగంగా ఈపనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలు ప్రారంభమయ్యే లోపు పూడిక తీత పూర్తి కాకపోతే ప్రయోజనం ఉండదని, పూడిక తీత ద్వారా తవ్విన మట్టిని ఎవరికి అవసరమైనా తీసుకు వెళ్ళవచ్చని తెలియజేశారు. గ్రామంలో పూర్తిస్థాయిలో ముంపునివారణకు పంది కోడు డ్రైన్ కూడా బాగుచేయవలసి ఉందన్నారు. ఈ అంశంపై పొరుగున ఉన్న ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మ రాజు, మంత్రి నిమ్మల రామానాయుడు, పశ్చిమ గోదావరి జిల్లా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురళీకృష్ణంరాజు లతో చర్చించామని తెలిపారు. త్వరలోనే నిధులు మంజూర వుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కట్టిపోయిన వెంకటలక్ష్మి ,పసల అచ్యుతం, మైలవరపు పెద్దబాబు, పాలూరు వెంకటేశ్వరరావు, మద్దాల మణికుమార్, గట్టెం నాని, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పసుమర్తి రామ్ లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు, శంకు హరి, పసల శ్రీకృష్ణ, కందులపాటి బాలకృష్ణ, పసల కొండ, శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గొట్టా బ్యారేజ్ వద్ద వేగంగా రాతికట్ట పనులు



విజేత, పాతపట్నం : శ్రీకాకుళం జిల్లాలో సాగు, తాగునీటి అవసరాలకు కీలకమైన వంశధార నదిపై ఉన్న గొట్టా బ్యారేజ్ వద్ద రాతికట్ట నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. హిమండలం ప్రాంతంలో చేపట్టిన ఈ పనులకు ప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేయగా, గత నెల రోజులుగా నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. మరో నెల రోజుల్లో పనులను పూర్తిచేసే దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.వంశధార నది పరివాహక ప్రాంత ప్రజలకు సాగు, తాగునీటి సరఫరాలో గొట్టా బ్యారేజ్ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రతి ఏడాది వర్షాకాలంలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో బ్యారేజ్ పరిసర ప్రాంతాల్లో రక్షణ చర్యలు అవసరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో రాతికట్ట నిర్మాణానికి ప్రాధాన్యం పెరిగింది.పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చొరవతో ప్రభుత్వం ఇటీవల రూ.16 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నిధులతో చేపట్టిన రాతికట్ట పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.రాతికట్ట నిర్మాణం పూర్తయితే వరదల సమయంలో బ్యారేజ్‌కు అదనపు రక్షణ లభించడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం, నీటి నిర్వహణ మరింత మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. అలాగే సాగునీరు, తాగునీటి సరఫరాకు కూడా దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు చర్యలు చేపడుతున్నారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.